ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 19.01.2025 | సంపుటి : 11 సంచిక : 191 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370








## ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేసుకున్నారు?

**ఫార్ములా ఈ-రేసు కేసులో ఏస్‌నెక్ట్స్‌జెన్‌ను ప్రశ్నించిన ఏసీబీ**

**హైదరాబాద్(జనంసాక్షి):**ఫార్ములా ఈ-రేసు కేసులో మొదట్లో కీలకంగా ఉన్న ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థ ప్రతినిధులను ఏసీబీ ఇవాళ హైదరాబాద్‌లో విచారణ చేసింది. ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థ డైరెక్టర్ అనిల్‌ను దర్యాప్తు అధికారులు సుమారు రెండున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థనే రేసు నిర్వహించాల్సి

మిగతా 2లో..



## కేజ్రీవాల్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి

**భాజపా కుట్రేనని ఆప్ మండిపాటు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కాన్వాయ్‌పై కొందరు దుండగులు దాడికి యత్నించారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

మిగతా 2లో..

# డేటా సెంటర్ క్యాపిటల్‌గా మన హైదరాబాద్

**ఫ్యూచర్‌సిటీలో ఎస్‌టీటీ సంస్థ రూ.3500 కోట్ల పెట్టుబడులు**

**సింగపూర్ పర్యటనలో భారీ ముందడుగు**

**మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంపెనీ ప్రతినిధుల ఒప్పందం**

**హర్షం వ్యక్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్(జనంసాక్షి):**
తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది.సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.ముచ్చర్ల మీర్ఖాన్‌పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ క్యాంపస్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ అవగాహన ఒప్పందంపై

మిగతా 2లో..

## తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామం

**వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై మంత్రి గ్రేస్‌ఫు హైయిన్‌తో సీఎం రేవంత్ భేటీ**

**హైదరాబాద్(జనంసాక్షి):**సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు.

మిగతా 2లో..

**రేషన్‌కార్డుల జారీ**

# నిరంతర ప్రక్రియ

**కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చు : మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్(జనంసాక్షి):** రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

**ఉగాది నుంచి**

# గద్దర్ అవార్డులు

**సిని పరిశ్రమలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తాం**

**గద్దర్ సినిమా అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్(జనంసాక్షి):**
ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్

మిగతా 2లో..

**అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటన**

## నిందితుడి గుర్తింపు

**హైదరాబాద్(జనంసాక్షి):**
హైదరాబాద్‌లో కాల్పులకు తెగబడ్డ నిందితుడిని మనీశ్‌గా గుర్తించారు. ఇతడు బీహార్ రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. మనీష్‌తో బీహార్ రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు జతకట్టాడు. వారం రోజుల క్రితం నిందితుల చోరీలు మొదలు పెట్టారు. ఛత్తీస్‌గడ్‌లో వారం రోజుల క్రితం ఏటీఎం సిబ్బందిని బెదిరించి రూ. 70 లక్షల రూపాయలు మనీష్ అండ్ కో కాజేశారు. అనంతరం గురువారం (జనవరి 16) బీదర్‌లో ఏటీఎం సెక్యూరిటీ గార్డ్‌ను హత్య చేసి రూ.93 లక్షలు మనీశ్ ఎత్తుకెళ్లాడు. బీదర్ నుంచి

మిగతా 2లో..

**ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచార కేసులో**

# సంజయ్‌రాయ్ దోషి

**తీర్పు వెలువరించిన కోల్‌కతా కోర్టు • 20న ఖరారు కానున్న శిక్ష**




**కోల్‌కతా(జనంసాక్షి):**
దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీ కర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారిస్తోంది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్

మిగతా 2లో..

**బీజాపూర్ ఎన్‌కౌంటర్..**

**మావోయిస్టు తెలంగాణ నేత**

## బడే చొక్కారావు మృతి



**బీజాపూర్(జనంసాక్షి):**రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్- మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు

మిగతా 2లో..

**కొత్త ఆదాయపన్ను చట్టం కోసం**

# కేంద్రం కసరత్తు

**బడ్జెట్‌లో కొత్తగా బిల్లును ప్రతిపాదించే అవకాశం**

**మరింత సరళతరంగా ఉండేలా చర్యలు • పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ**




**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్

మిగతా 2లో..

**సైఫ్‌పై దాడి కేసు..**

## ఛత్తీస్‌గఢ్‌లో నిందితుడి అరెస్ట్

**దుండగుడు సైఫ్‌పై పదేపదే దాడి చేశాడు**

**దొంగతనం చేయలేదు : కరీనాకపూర్**

**ముంబై(జనంసాక్షి):**
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో అతడిని గుర్తించిన రైల్వే పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు.జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తుండగా నిందితుడిని పట్టుకుని, వీడియో కాల్ ద్వారా ముంబయి పోలీసులతో మాట్లాడి, అతడేనని ధ్రువీకరించుకున్నారు.గురువారం తెల్లవారుజామున 2.30 గంటలకు

మిగతా 2లో..

**ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం**

# నేటి నుంచి అమల్లోకి



**గాజా స్ట్రిప్(జనంసాక్షి):**ప్రపంచమంతా ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న గాజా కాల్పుల విరమణ ఒప్పందానికి వేళైంది. ప్రకారం ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ మేరకు ఖతార్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. ఈ రెండు వర్గాల కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గురువారం అధికారిక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తొలివిడతగా ఆరు వారాల్లో బందీల మార్పిడి ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఒప్పందంతో గాజాలో మళ్లీ శాంతి వీచికలు వీస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ శాంతి ఒప్పందంతో బందీలుగా ఉన్న వందలాది మంది.. తమ కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.ఇజ్రాయెల్ జైళ్లలో బందీలుగా ఉన్నవారిలో తొలి విడతగా 737 మందిని విడుదల చేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు న్యాయశాఖ ధ్రువీకరించింది. వీరిలో పురుషులు, మహిళలతో సహా పలువురు చిన్నారులు కూడా ఉన్నారు. అయితే, ఖతార్ మంత్రి చెప్పినట్లుగా ఉదయం 6.30 గంటలకు బందీల విడుదల ప్రారంభం కాకపోవచ్చు. సాయంత్రం 4 గంటల వరకు ఈ విషయంపై ముందుకు వెళ్లబోమని ఇజ్రాయెల్ న్యాయశాఖ చెబుతోంది. బందీల మార్పిడిపై కచ్చితమైన స్పష్టత వచ్చిన తర్వాతే ముందడుగు వేస్తామని చెబుతోంది. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినా.. జకారియా జుబేదీకి ప్రయోజనం కనిపించడం లేదు. పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్

మిగతా 2లో..

**బీఆర్ఎస్ దారిలోనే**

# కాంగ్రెస్

**పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం 'హైడ్రా' అని పేరు పెట్టింది**

**లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే**

**గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.ఏడు నెలలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల

మిగతా 2లో..





## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం

**ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం**

**దివంగత నేతకు నారా లోకేశ్ నివాళి**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..

**ఆస్తిహక్కు కార్డులు ఆర్థిక కార్యకలాపాలను**

# పెంపొందిస్తాయి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 65 లక్షల మందికి పంపిణీ చేసిన మోడీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా

మిగతా 2లో..



జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం 19.01.2025

ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం

# నేటి నుంచి అమల్లోకి

అబ్బాస్ ఆర్మీ విభాగానికి ఆయన నేతృత్వం వహిస్తున్నాడు. పాలస్తీనియన్ల దృష్టిలో అతడో రియల్ హీరో. అయితే, ఇజ్రాయెల్ విడుదల చేయబోతున్న జాబితాలో జకారియా పేరు లేదు. వామపక్ష నేత, లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా పార్టీ సభ్యుడు ఖలీఫా జరార్ మాత్రం విడుదలకానున్నారు. ఈ పార్టీని ఇజ్రాయెల్ సహా, అమెరికా, ఈయూ కూడా ఉగ్రవాద గ్రూపులో చేర్చాయి. అయినప్పటికీ, జరార్ విడుదలకు ఇజ్రాయెల్ సుముఖత చూపడం గమనార్హం. జాబితా ప్రకారం..737 మందిని విడుదల చేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించినప్పటికీ.. హమాస్ చెర నుంచి తమ దేశపౌరులు ఎంత మంది విడుదలవుతారన్న దానిపై తమ నిర్ణయం ఆధారపడి ఉంటుందని ఇజ్రాయెల్ అధికార ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు.

హమాస్ చెరలో ఎంతమంది?

అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి, దాదాపు 251 మందిని హమాస్ బందీలుగా తీసుకెళ్లిపోయింది. అందులో 34 మంది మరణించినట్లు ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. హమాస్‌పై జరిపిన ఎదురుదాడిలో కొంత మందిని ఇజ్రాయెల్ విముక్తుల్ని చేసింది. ప్రస్తుతం 94 మంది గాజాలో ఉన్నారు. వారిలో తొలి విడతగా 33 మందిని హమాస్ విడుదల చేసే అవకాశముంది. వారిలో ముగ్గురు మహిళా సైనికులు ఉన్నట్లు సమాచారం.అక్టోబరు 7 దాడి తర్వాత పశ్చిమాసియాలో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కిపోయాయి. హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడికి దిగింది. హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై బాంబులతో విరుచుకుపడ్డాయి. ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు తీవ్ర ప్రయత్నాలు చేశాయి. కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరుపక్షాలతో చర్చలు జరిపాయి. ఈ ఒప్పందానికి అమెరికా మొదటినుంచి మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. కాల్పుల విరమణకు ఇరువర్గాలు అంగీకరించడంతో ఆదివారం నుంచి అమల్లోకి రానుంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే.. పశ్చిమాసియాలో మళ్లీ శాంతి వీచికలు వీయనున్నాయి.

ఆస్తిహక్కు కార్డులు ఆర్థిక కార్యకలాపాలను

# పెంపొందిస్తాయి

పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోదీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోదీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోదీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోదీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం

ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నాయకుడిగా, సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు.అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణమన్నారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని లోకేశ్ ఆకాంక్షించారు."ఎన్టీఆర్ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాటా తదితర సంస్కరణలు తీసుకొచ్చారు. ఆయకు తప్పనిసరిగా భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం. తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం. విశాఖ ఉక్కును కాపాడుకుంటున్నాం. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నాం. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెదేపాపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉంది" అని నారా లోకేశ్ తెలిపారు.

సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-దగ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్‌ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్‌ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.





డేటా సెంటర్ క్యాపిటల్‌గా

# మన హైదరాబాద్

ముఖ్యమంత్రి స్పందిస్తూ త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడుల నిర్ణయం తీసుకున్నందుకు ఎస్టీటీ గ్లోబల్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగంలో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లోని ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్‌ను సందర్శించి ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్‌టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. 100 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే అత్యాధునిక ఏఐ రెడీ డేటా సెంటర్‌ను ఈ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పనుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డేటా సెంటర్ సామర్థ్యాన్ని పెంచుకునే సదుపాయం ఇందులో ఉంటుంది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఇది ఒకటిగా నిలుస్తుంది. తెలంగాణతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని ఎస్టీటీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహకంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందించే సహకారంతో ఆర్థిక వృద్ధితో పాటు ఉపాధి కల్పన, స్థిరమైన డిజిటల్ భవిష్యత్తు నిర్మించాలనే ఉమ్మడి లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రస్తుతం ఎస్టిటి జిడిసి హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను విస్తరించనుంది. ఈ కంపెనీ దేశంలో వచ్చే పదేండ్లలో దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఒక గిగావాట్ సామర్థానికి విస్తరించాలన్న లక్ష్యంతో పెట్టుబడులు పెడుతోంది.



# ఉగాది నుంచి గద్దర్ అవార్డులు

అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పెట్టుబడులకు

# స్వర్గధామం

ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

సైఫ్‌పై దాడి కేసు..

## ఛత్తీస్‌గఢ్‌లో నిందితుడి అరెస్ట్

సైఫ్‌పై ఈ దాడి ఘటన చోటుచేసుకుంది. సైఫ్, అతడి కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా.. ఇంట్లోకి చొరబడిన దుండగుడు చోరీకి యత్నించాడు. సైఫ్ అడ్డుకునేందుకు ప్రయత్నించగా దాడి చేసి పరారయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ముంబయి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

**దుండగుడు సైఫ్‌పై పదేపదే దాడి చేశాడు కరీనాకపూర్**

సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన ఘటన గురించి కరీనా కపూర్ పోలీసులకు వివరించింది. ఇంట్లోకి చొరబడిన వ్యక్తి.. దూకుడుగా దాడి చేసినట్లు ఆమె చెప్పింది. అయితే ఆ దుండగుడు ఇంట్లో ఉన్న ఆభరణాలను టచ్ చేయలేదని తెలిపింది. బాంద్రా అపార్ట్‌మెంట్‌లో జరిగిన అటాక్ గురించి పోలీసులకు ఆమె తెలియజేసింది. సైఫ్‌తో ఘర్షణ జరిగిన సమయంలో ఆ వ్యక్తి చాలా దూకుడుగా వ్యవహరించినట్లు చెప్పింది. పదేపదే సైఫ్‌పై అటాక్ చేయడాన్ని చూశానని కరీనా తెలిపింది. సైఫ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకే ప్రియార్టీ ఇచ్చినట్లు పేర్కొన్నది. దాడి తర్వాత దుండగుడు పారిపోయాడని, విలువైన వస్తువుల్ని ఏమీ తీసుకెళ్లలేదని కరీనా తెలిపింది. పిల్లలు తైమూర్, జెహంగిర్‌ను రక్షించే ఉద్దేశంతో ఖాన్ ప్రతిదాడి చేసినట్లు ఆమె చెప్పింది. జెహంగిర్ వద్దకు దుండుగడు చేరుకోలేకపోయాడని, ఆ టైంలో ఖాన్‌పై పలుమార్లు అతను అటాక్ చేసినట్లు ఆమె తెలిపింది.

ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచార కేసులో

## సంజయ్‌రాయ్ దోషి

లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇదిలా ఉంటే.. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీగా భద్రతాసిబ్బందిని మోహరించారు.

బీజాపూర్ ఎన్‌కౌంటర్..

## మావోయిస్టు తెలంగాణ నేత బడే చొక్కారావు మృతి

పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బడే చొక్కారావు (దామోదర్) స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. ఇందులో సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందుగుండు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి

## బీఆర్‌ఎస్ దారిలోనే కాంగ్రెస్

కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని..పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేసుకున్నారు?

ఉండగా కార్ రేస్‌కు సంబంధించి అనుమతులు పొందేందుకు సమర్పించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి వివరాలు గురించి ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. డైరెక్టర్ అనిల్ ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థలో మొదటి ప్రమోటర్?గా ఉన్నారు. 9వ సీజన్ రేసు నిర్వహణ అనంతరం ఈ సంస్థ 10వ సీజన్ నిర్వహించాల్సి ఉండగా ఒప్పందం నుంచి తప్పుకుంది. 9వ సీజన్ కోసం ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం గురించి పూర్తి వివరాలపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటికే ఏ1గా కేటీఆర్, ఏ2 అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, ఏ3 పూర్వ హెచ్?ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను విచారణ చేసింది.2022 అక్టోబరు 25న జరిగిన మొదటి ఒప్పందం ప్రకారం సీజన్ 9, 10, 11, 12 రేస్‌ల నిర్వహణ ఖర్చులను ఏస్‌నెక్ట్స్‌జెన్ భరిస్తామని చెప్పింది. హైదరాబాద్‌లో 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో సీజన్-9 ఫార్ములా ఈ-రేస్ జరిగింది. అనంతరం 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన సీజన్-10 రేస్ కోసం ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్‌ఈవో) సంస్థకు 2023 మే లోనే 50 శాతం సొమ్ము (రూ.90 కోట్లు) చెల్లించాల్సి ఉండగా ఏస్‌నెక్ట్స్‌జెన్ కంపెనీ ముందుకు రాలేదు. ఈ-రేసు నిర్వాహణతో తమకు భారీగా నష్టం వాటిల్లిందంటూ ఏస్‌నెక్ట్స్‌జెన్ కంపెనీ చేతులెత్తేసింది.




కొత్త ఆదాయపన్ను చట్టం కోసం

# కేంద్రం కసరత్తు

పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి.

ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.



కేజ్రీవాల్ కాన్వాయ్‌పై

# రాళ్ల దాడి

ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఆప్.. ఇదంతా భాజపా కుట్రేనని ఆరోపించింది. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యూదిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదే సమయంలో కొందరు దుండగులు ఆయన కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారు. "భాజపాకు ఓటమి భయం పట్టుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ పార్టీ ఆందోళనకు గురవుతోంది. అందుకే కేజ్రీవాల్ ప్రచారాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఆయన ప్రచారం చేస్తుండగా భాజపాకు చెందిన కొందరు కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారు. కానీ, ఈ చర్యలకు ఆప్ భయపడదు. ఎన్నికల్లో ప్రజలు మీకు తప్పకుండా బుద్ధి చెబుతారు" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఆప్ ఆరోపించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను షేర్ చేసింది. ఈ సంఘటనపై భాజపా స్పందించింది. ఆప్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. 'కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టింది. వీరిద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ముందున్న ఓటమిని గురించి ఆలోచిస్తూ.. ప్రజల ప్రాణాలకున్న విలువను ఆయన మరచిపోయారు. బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళుతున్నా" అని భాజపా నేత పర్వేశ్ వర్మ పోస్టు పెట్టారు. కాగా.. దేశ రాజధానిలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. మూడో సారి అధికారం సాధించేందుకు ఆప్ ప్రయత్నిస్తుండగా.. ఈ సారి ఎలాగైన ఆప్‌ను గద్దె దించేందుకు కాంగ్రెస్, భాజపా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రచారం వేళ కేజ్రీవాల్ కాన్వాయ్‌పై దాడి జరగడం చర్చనీయాంశంగా మారింది.

**అద్దెదారులకు అండగా ఉంటాం:కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరో ఎన్నికల హామీ ప్రకటించారు. ఢిల్లీలో నివసించే అద్దెదారులకు విద్యుత్, తాగు నీరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'మేం ఢిల్లీ నివాసితులకు ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీరు అందించాం. అయితే అద్దెదారులకు ఈ ప్రయోజనాలు లభించకపోవడం దురదృష్టకరం. ఎన్నికల తర్వాత మా ప్రభుత్వం ఏర్పడితే, అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, తాగు నీరు అందించే వ్యవస్థను ప్రవేశపెడతాం' అని అన్నారు. కాగా, ఢిల్లీలో నివసిస్తున్న చాలా మంది అద్దెదారులు పూర్వాంచల్‌కు చెందినవారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. వారిలో చాలా మంది చాలా పేదవారని చెప్పారు. వారు ఎలాంటి సబ్సిడీలు పొందలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిని పరిష్కరించడానికి తాము ప్రయత్నిస్తామని కేజ్రీవాల్ తెలిపారు. మళ్ళీ అధికారంలోకి వస్తే ఢిల్లీలోని ఇంటి అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. అయితే ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావాలని ఆప్ ఆశిస్తున్నది.

అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటన

# నిందితుడి గుర్తింపు

హైదరాబాద్ వచ్చిన మనీశ్.. అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపాడు. ఇప్పటికే మనీశ్‌పై బీహార్ ప్రభుత్వం రివార్డు ప్రకటించింది. గతంలోనూ మనీష్‌పై మర్డర్, దోపిడి కేసులు ఉన్నాయి. గతంలో కేసులు నమోదైనప్పుడు మనీష్ బార్డర్ దాటి నేపాల్ పారిపోయాడు. కేసుల తీవ్రత తగ్గాక ఇండియాకు వచ్చి మళ్లీ దోపిడీలకు పాల్పడుతున్నాడు మనీశ్. మనీశ్‌ను పట్టుకునేందుకు నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తెలంగాణ, బీహార్, కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో మనీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్ వెళ్లిన నిందితులు అక్కడ బట్టలు, బ్యాగులు కొనుగోలు చేశారు. తిరుమలగిరి వద్ద ఓ నిర్మానుశ్య ప్రదేశంలో బట్టలు, బ్యాగులు మార్చుకున్నారు. తిరుమలగిరిలో బ్యాగులను నిందితులు వదిలేశారు. ట్రాలీ బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. సుచిత్ర వైపు నిందితులు పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ట్రాలీబ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. దాదాపు పది బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఖచ్చితంగా కేసును చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.



## రైతులతో, కార్మికులతో జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



బిచ్కుంద, జనవరి (జనంసాక్షి) : శ్రమజీవులు చెమట చుక్కలు రాలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. నిత్యం శ్రమజీవులుగా పిలువబడే కార్మికులు, రైతులతో జనంసాక్షి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనంసాక్షి దినపత్రిక రాజకీయాలకు అతీతంగా వార్తలలో కానీ, ఎన్నికల సర్వేలలో గల్లి నుండి ఢిల్లీ వరకు ఎన్నికల ఫలితాలు అచ్చు గుద్దినట్లు పక్కా సమాచారం అందిస్తారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల సమస్యల్ని వెలికితీసే పత్రిక అని, ఎవరి పంతన పాడకుండా నిజాలు నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తారని కొనియాడారు. మానవజాతి పురోగతి కష్టం చేసే చేతులమీది నుంచే కొనసాగుతూ వస్తోందని, గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులతో పాటు, వ్యవసాయాధారిత భారత దేశంలో అధిక జనాభా భూమిని నమ్ముకుని బతుకుతున్నారని, రైతులుగా, కూలీలుగా, రైతు అనుబంధ వృత్తి కులాలుగా తమ శ్రమను ధారపోస్తు దేశ, రాష్ట్ర అభివృద్ధిలో వీరు భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, బిచ్కుంద పంచాయతీ కార్మికుల లీడర్ సుశీల కార్మికులు గంగవ్వ, మారుబాయి, చంద్రవ్వ, లక్ష్మి, మొగులయ్య, ఈరయ్య, రాములు, సాయిలు, శకుంతల, అంజవ్వ, వీరేశం, లాలూ, నర్సవ్వ, భూమయ్య, నాగమణి, సంజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీక

- 400 ఏళ్ల నాటి ప్రాశస్త్యంతో విరాజిల్లుతున్న దర్గా
- సంతాన ప్రాప్తి కోసం సైదులుకు మొక్కులు
- సఫాయిబావి నీరు సర్వరోగ నివారణకు మందుగా ప్రతీతి
- వాడపల్లి రాజు పర్యటనతో వెలుగులోకి వచ్చిన స్థలపురాణం
- ఈ నెల 23, 24, 25 లలో ఉర్సు ఉత్సవాలు
- నేడు ఉర్సు ఉత్సవాలను సమీక్షించనున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- దర్గా అభివృద్ధిపై మంత్రి ఉత్తమ్ మార్క్





హుజూర్‌నగర్, జనవరి 18 (జనంసాక్షి) : సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 23, 24, 25 తేదీలలో ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఇక్కడ జరిగే ఉర్సు ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు గాను స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు జాన పహాడ్ దర్గాను సందర్శించనున్నారు. 400 ఏళ్ల నాటి జానపహాడ్ దర్గా ప్రాశస్త్యం కాపాడేందుకు గాను హుజూర్ నగర్ నుండి వరుసగా మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయి, అటు ఉమ్మడి రాష్ట్రంలో ఇటు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవిరళ కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు 60 లక్షల నియోజకవర్గ అభివృద్ధి నిధులను దర్గా అభివృద్ధి పనులకు కేటాయించారు. ఈ నిధులతో సందల్ ఖాన(గంధం సత్రం) నిర్మాణం, యాత్రికుల వసతి గృహాల నిర్మాణం, ఐదు వాటర్ ట్యాన్క్ ల ఏర్పాటు, స్పాట్ హౌస్ సి.సి ఫ్లోరింగ్ తో కలిపి, మసీదు షెడ్ నిర్మాణంతో పాటు గెస్ట్ హౌస్, దర్గా లోపటి క్యూ లైన్ స్టాండ్ లను ఏర్పాటు చేశారు. అంతే గాకుండా తిరిగి తెలంగాణా రాష్ట్రంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తాజగా దర్గా అభివృద్ధి కోసం కోటి 11 లక్షల రూపాయలను మంజూరు చేసి దర్గా పై తనకున్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ నిధులతో సందల్ ఖానా గంధం సత్రం దగ్గర డ్రైనేజీ, బాత్ రూమ్ లు, మసీదు దగ్గర షెడ్లు, దర్గా దగ్గర రెండు బోర్ మోటార్లు, దర్గా చుట్టూ, దర్గా ముందు సి.సి.రోడ్లు, సందల్ ఖానా (గంధపు సత్రం) దగ్గర సి.సి.ఫ్లోరింగ్, మసీదు దగ్గర సి.సి రోడ్లతో పాటు డ్రైనేజీ నిర్మాణపు పనులు, సందల్ ఖానా బావి దగ్గర నుండి డ్రైనేజీ నిర్మాణపు పనులను చేపట్టారు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన జానపహాడ్ దర్గా అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందిస్తున్న చేయూతను గుర్తించిన జానపహాడ్ సైదులు భక్తులు 400 ఏళ్ల కిందట దర్గా ఉత్సవాలను ప్రారంభించిన శేషారెడ్డిని గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే జానపహాడ్ ప్రాశస్త్యం గుర్తించి అక్కడ 400 ఏళ్ల కిందట దివంగత శేషారెడ్డి ఉర్సు ఉత్సావాలను ప్రారంభిస్తే... ఆ ఉర్సు ఉత్సవాల పరంపరను కొనసాగించడంతో పాటు దర్గా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఉర్సు ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతులు సమకూరుస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్గా అభివృద్ధిపై కెప్టెన్ మార్క్ వేసుకున్నారనే చెప్పుకోవలసి ఉంటుంది.

## కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం

- జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్
- కొత్త కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వేలో, జీహెచ్ఎంసీ పరిధిలో 22 లక్షల కుటుంబాల వివరాలను సేకరించింది. ఈ సర్వే అనంతరం కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇందులో 83,285 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గుర్తించారు. ఇంటింటి సర్వేలో కూడా అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం తమ వివరాలను నమోదు చేసుకున్నారు. గతంలో కొత్త రేషన్ కార్డుల జారీ లేకపోవడం, కార్డుల్లో మార్పులు చేసుకునే అవకాశాలు లేకపోవడంతో వేలాది మంది ప్రజలు కొత్త కార్డుల కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. జీహెచ్ఎంసీ అధికారులు ప్రాథమికంగా అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలిస్తున్నారు. నివేదిక తయారు చేసి, ఈ నెల 26వ తేదీ నాటికి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమయ్యేలా కృషి చేస్తున్నారు. ఈ కొత్త ప్రక్రియ ద్వారా రాష్ట్రంలోని అనేక మంది అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయడంలో సహాయపడుతుంది.

## పదవి ఊడినా.. పెత్తనం వదలట్లే..

- వెంకటేశ్వరస్వామి ఆలయంపై రాద్ధాంతం
- ఎండోమెంట్ శాఖ అధికారులను అడ్డుకున్న వైనం
- మాజీ ఎమ్మెల్యే తీరుపై పెదవి విరుస్తున్న ప్రజలు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): పదవి ఊడినా.. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాత్రం పెత్తనం వదలట్లేదు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రం శివారు మంజూరునగర్ లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రజల సహాయ, సహకారాలతో చందాలు వసూలు చేసి నిర్మించారు.. ఈ ఆలయంపై మాజీ ఎమ్మెల్యే రాద్ధాంతం చేస్తున్నారు.. ఆలయాన్ని ఎండోమెంట్ శాఖ పరిధిలోకి స్వాధీనం చేసుకునేందుకు శనివారం వచ్చిన అధికారులను అడ్డుకుని తన స్వార్థబుద్ధిని ప్రదర్శించారు.. ఈ విషయం భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. భూపాలపల్లి మంజూరునగర్ శివారులోని చెరువు శిఖంలో గత బీఆర్ఎస్ పాలనలో చందాలు వసూలు చేసి వేంకటేశ్వర స్వామి దేవాలయంను నిర్మించారు. నిత్యం పూజలు జరుగుతున్నాయి. అయితే ఆలయంలో హుండీలు కూడా ఏర్పాటు చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో గండ్ర వెంకటరమణారెడ్డి పెత్తనం ఉండేది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి, చిత్తుగా ఓడిపోయారు. అయితే ఓటమి పాలైనా గండ్ర వెంకటరమణారెడ్డి ఆలయంపై పెత్తనం చెలాయిస్తూనే ఉన్నారు. ఆ ఆలయం తమ సొంత ఆస్థి అనే చందంగా, కేవలం బీఆర్ఎస్ నాయకులకే పరిమితం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై తరుతూ రాద్ధాంతం చేస్తూ రాజకీయ రంగు పులుముతున్నారు. అయితే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంను ఎండోమెంట్ అధికారులు స్వాధీనం చేసుకోవడానికి శనివారం రావడంతో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి అడ్డుకున్నారు. పై అధికారుల నుండి వచ్చిన ఆదేశాల మేరకు కట్టిన గుడిని మా ఎండోమెంట్ శాఖ ప్రకారంగా రిజిస్టర్ అయినా, కాకున్నా ఎండోమెంట్ శాఖ పరిధిలోకి వస్తాయని, ఇక్కడ ఆలయానికి ఆదాయం ఉంది, హుండీ ఆదాయం ఉంది, భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారని, ఈ ఆలయాన్ని ఎండోమెంట్ లోకి తీసుకోవడానికి వచ్చామని చెప్పినా వినకుండా, మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు అడ్డుకున్నారు. దీంతో చేసేది లేక అధికారులు వెనుదిరిగి పోయారు. ప్రజల సహాయ సహకారాలతో నిర్మించిన ఈ దేవాలయంపై మాజీ ఎమ్మెల్యే ఇంకా పెత్తనం చెలాయించడంపై ఈ ప్రాంత ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఎలాంటి పదవి లేకున్నా, ఏ హక్కుతో చేస్తున్నారు. ఏమి ఆశించి పెత్తనం చెలాయిస్తున్నారోనని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.

## 108లో శిశువుకు సీపీఆర్

- ప్రాణాలను కాపాడిన సిబ్బంది



మెదక్, జనవరి 18 (జనంసాక్షి) : ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్యుల సలహాలు అక్షరాల నిజమని నిరూపించారు 108 సిబ్బంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశువు కు శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. వైద్యుల సూచన మేరకు వెంటనే చిన్నారిని 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా చిన్నారి గుండె ఆగిపోయింది. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఆ చిన్నారికి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆ చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకుంటుంది. సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బందిని చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంసించారు.

## రెండు ప్రయివేటు బస్సులు ఢీ

- ఇద్దరు దుర్మరణం

సూర్యాపేట, జనవరి 18 (జనంసాక్షి) : శనివారం తెల్లవారుజామున హైదరాబాద్- విజవాడ జాతీయ రహదారిపై సూర్యాపేటలోని ఎస్వీ కాలేజీ సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రెండు బస్సులు గుంటూరు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ప్రమాదం జరిగిందని వెల్లడించారు. వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన బస్సు అదుపుతప్పి ముందున్న మరో బస్సును ఢీకొట్టింది. దీంతో అందులో ఉన్న క్లీనర్ ఎగిరి బయటపడ్డాడని, అతనిపై నుంచి బస్సు వెళ్లడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడని తెలిపారు. మరో వ్యక్తి గుండెపోటుతో మరణించాడని చెప్పారు. కాగా, అతివేగం, దట్టంగా అలముకున్న పొగమంచుతో ముందు వాహనాలు కనిపించకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మతాలు, భాషలు వేరైనా భగవంతుడు ఒక్కరే

- తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి బ్యూరో జనవరి 18( జనంసాక్షి) : మతాలు, భాషలు వేరైనా భగవంతుడు ఒక్కరేనని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి ప్రజాపిత బ్రహ్మకుమారి సంఘ అధ్యక్షురాలు బ్రహ్మకుమారి శోభ ఆహ్వానం మేరకు ప్రజాపిత బ్రహ్మ 56వ స్మృతి దినానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మకుమారి ప్రధాన బ్రాంచ్ మౌంటెన్ ఉందని మౌంటెన్ లో50 వేలమంది కూర్చోవడానికి వీలుగా భవనాలు ఉన్నాయని చెప్పారు. సోలార్ శక్తితో విద్యుత్ ను తయారు చేసే విధానాన్ని జర్మని వాళ్ళు అక్కడ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని అన్నారు. మౌంటెన్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ కూడా ఉందని అక్కడ బ్రహ్మకుమారిస్ వాళ్ళ పత్రాలను, బుక్కులను ప్రింట్ చేస్తారని పేర్కొన్నారు. మర్రి చెన్నారెడ్డి మన ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవి అయిపోయిన తర్వాత రాజస్థాన్ రాష్ట్రానికి గవర్నర్ గా వెళ్లారని అక్కడ బ్రహ్మకుమారి వ్యవస్థాపకులు ప్రజాపిత బ్రహ్మ 1876 లో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడంతో రాజస్థాన్ లో మౌంటెన్ కు భవన నిర్మాణానికి, రోడ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇచ్చి ప్రభుత్వం తరపున రోడ్లు వేయించి భవనాలు నిర్మించారని ఆ ప్రాంతంలో ఎక్కడ కూడా ఏ ఒక్కరి శిలాఫలకాలు కూడా ఉండవు అలాంటిది మన ప్రాంతానికి చెందిన మర్రి చెన్నారెడ్డి ప్రారంభ శిలాఫలకాలు మాత్రమే ఉన్నాయి అని అన్నారు. బ్రహ్మకుమారీస్ బ్రాంచులు 150 దేశాల్లో ఉన్నాయని వాటి నిర్వహణ 8 వేల శాఖలలో మహిళలే బ్రహ్మకుమారిస్ సంస్థలను అధ్యక్షులు నిర్వహిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో ఫ్రెండ్స్ తో బ్రహ్మకుమారిస్ ధ్యాన మందిరానికి సమయం దొరికినప్పుడల్లా వెళ్లి ధ్యానం చేసుకుంటానని అన్నారు. బ్రహ్మకుమారీస్ సంఘ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, కర్ణాకర్ రెడ్డి, అక్తర్ భాయ్,గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి కళ్యాణలక్ష్మి గొప్ప వరం

- అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి
- సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 18 (జనం సాక్షి): ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ పేర్కొన్నారు. మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రరెడ్డి, చేగుంట తాసిల్దార్ సంబంధిత ప్రజాప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. చేగుంట-70, మందికి,నార్సింగ్-21 మొత్తం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 91,10,556-00 రూపాయలు పంపిణీ చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలానికి చేరుకున్న మంత్రి కొండా సురేఖకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని పెళ్లి బట్టలు కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం అర్హులను ఆదుకుందన్నారు ఏ పథకమైన మొదలు పెట్టినప్పుడు కొంత సమస్య తలెత్తవచ్చునని, సమస్యలు పరిష్కరించుకొని ఆ పథకం క్రమీపి ఆచరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు.

## 13 కిలోమీటర్లు... 13 నిమిషాలు

- గుండె తరలింపునకు మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) : గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని ఆస్పత్రి నుంచి దాత గుండెను లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ రూట్లో 13 స్టేషన్లు దాటేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. గుండె తరలింపులో ఆలస్యం కావొద్దు అన్న ఉద్దేశంతో మెట్రో రైలులో దాన్ని పంపింపారు. జనవరి 17వ తేదీన రాత్రి 9.30 నిమిషాల సమయంలో మెట్రో రైలు ద్వారా డోనార్ గుండెను తరలించారు. చాలా సునిశితమైన ప్లానింగ్, మెట్రో రైలు.. వైద్యులు, ఆస్పత్రి వర్గాల సహకారంతో ఆ ప్రయత్నం సఫలమైనట్లు తెలుస్తోంది.

## బస్‌డిపోలు, బస్‌స్టేషన్ల విస్తరణకు ఓకే

- అనుమతులిచ్చిన ఆర్టీసీ బోర్డు

హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) : రాష్ట్ర వ్యాప్తంగా బస్‌డిపోలు, బస్‌స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతులిచ్చారు. హైదరాబాద్ బస్ భవన్ లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు, ములుగు జిల్లా ఏటూరు నాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు, ములుగు జిల్లా ములుగు లో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు, ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు, ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు, పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు, సూర్యాపేట జిల్లా కోదాడ్ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లు, యశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్త కుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే.. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం
19 జనవరి 2025
తెలంగాణ

# హక్కుల పునరుద్ధరణ అంటే... ఎన్‌కౌంటర్ హత్యలు లేకపోవడమే!



2009లో ప్రారంభమైన ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరూ రూపం మార్చుకొని 10ల సంఖ్యలో జరిగే ఎన్‌కౌంటర్ నుంచి 30, 40కి చేరింది. అదే విధంగా బలగాలు చుట్టు ముట్టి కాల్చివేసే ఘటన అదే ఎన్‌కౌంటర్ వేలాది బలగాలతో కొనసాగుతూ, ఆపరేషన్ కగార్ రూపం సంతరించుకుంది. ఏడాది కాలంగా 300లకు పైగా హత్యలతో కగార్ హత్యాకాండ వేటాడడం, వెంటాడడం, చిత్రహింసలతో కాల్చి చంపడం, రోజుల తరబడి ఎన్‌కౌంటర్లతో ఆదివాసీ జనజీవనం పూర్తి ఆందోళనతో భయాందోళనతో గురై ఉంది. దేశంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఆదివాసులను హతమార్చైనా సరే మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలిస్తామనే భ్రమల్లో అణచివేతను కొనసాగిస్తున్న విధానాన్ని పౌరహక్కుల సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నాం. మౌలిక సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలు అణచివేతనే పరిష్కారంగా భావించినంత కాలం పోరాటాలు ఉంటూనే ఉంటాయి, ఉద్యమాలు పుడుతూనే ఉంటాయి. ఉద్యమాలకు ఎప్పుడూ ముగింపు ఉండదు. ఈ సత్యాన్ని గుర్తించనంత కాలం ఏ పార్టీలు ప్రభుత్వంలో ఉన్నా గాని అది అప్రజాస్వామికంగా పాసిస్టు ధోరణిలో వ్యవహరించడం తప్ప మరొక విధానంలో పాలన చేయరనే సత్యాన్ని ప్రజలు గుర్తించి ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా గొంతెత్తాలని పౌరహక్కుల సంఘం పిలుపునిస్తుంది.

రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాల పాలన సంబరాల్లో 14 మంది బూటకపు ఎన్ కౌంటర్ హత్యల దుర్మార్గాలను తెలంగాణ ప్రజానీకం చూడాల్సి వచ్చింది. అది ప్రధానంగా ములుగు ఏరియాలలోనే జరిగింది. అది కూడా మంత్రి సీతక్క ఏరియాలోనే జరుగుతున్న ఈ ఎన్ కౌంటర్లను ప్రభుత్వాలు ఎన్ కౌంటర్లుగా ప్రకటిస్తున్నప్పటికీ ప్రజలు మాత్రం వాటిని బూటకపు ఎన్ కౌంటర్ హత్యలుగానే విశ్వసిన్నారు. అది ఎన్టీఆర్ పాలనలో ఆ ఏడాదిలో జరిగిన అత్యధిక ఎన్ కౌంటర్ హత్యలు. అవే ఇప్పుడు 2024 నుంచి మధ్య భారతంలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్ హత్యలు కూడా సుమారు 275 వరకు దాటిపోయాయి. దీనికి అక్కడ ఉన్న 28 రకాల సహజ వనరులను గుత్త పెట్టుపడిదారీ కంపెనీలకు అప్పగించడం కోసం మోదీ, అమిత్ షా ప్రభుత్వం ఆదీవాసీల రక్తాన్ని అడవుల్లో పారిస్తున్నది. ఛత్తీస్ఘడ్ ప్రభుత్వం చేస్తున్న హత్యాకాండలో రేవంత్ రెడ్డి కూడా భాగస్వామిగా మారుతూ తెలంగాణలో కూడా ఎన్ కౌంటర్ హత్యలు చేయడానికి పూనుకున్నట్టుగా ఉంది. అందుకోసమే చల్పాకలో ఉద్యమకారుల ఆహారంలో విషం కలిపి వారిని బందీలుగా పట్టుకొని, తీవ్ర చిత్రహింసలకు గురి చేసి హత్య చేసినట్టుగా పరిస్థితి చూస్తే అర్థమవుతున్నది. అదే గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి జలగం వెంగళావు బాటలో నడుస్తున్నట్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనారోగ్యంగా వున్న వాళ్ళను బంధీలుగా పట్టుకొని దామరెతొగు, రఘునాథపాలెంలో చిత్రహింసలు పెట్టి కాల్చి చంపిన 8 ఎన్ కౌంటర్ హత్యలయితే, ఈ చల్పాక ఎన్ కౌంటర్లో అన్నంలో విషం కలిపి బంధీలుగా చేసుకొని మనిషి శరీర భాగాలని వాళ్ళ భార్యలే గుర్తుపట్టలేని విధంగా చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపి ఎన్ కౌంటర్ బుకాయిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దమనకాండను ప్రజాస్వామికవాదులందరూ ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. అయితే ఈ చల్పాక ఎన్‌కౌంటర్ విషయంలో చూసినట్లయితే డిసెంబర్ 1న ఎన్‌కౌంటర్ జరిగినట్లు ప్రకటించినట్లుగా అలా జరగలేదు. వాళ్ళను రెండు రోజుల క్రితమే బంధీలుగా పట్టుకొని ఒకొక్కరి శవాన్ని వాళ్ళకు ఇష్టమున్న రీతిలో చిత్రహింసలకు గురి చేసి వారి తలలు, చేతులు మిగతా ముఖ్యమైన శరీర భాగాలు కూడా ఏ మాత్రం సరిగ్గా ఉండకుండా అన్నింటిని నాశనం చేశారు పౌరహక్కుల సంఘం 6 నేతలను హత్యచేసినప్పటి కి ఇప్పటికి కార్యాచరణ కొనసాగుతూనే ఉన్నది. చట్టబద్ధపాలనను ప్రభుత్వాలు ప్రజలకు అందివ్వలేని స్థితిలో ఎలాగైతే హింసను ఆశ్రయిస్తామో ఆ స్థాయిలోనే ఉద్యమకారులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించలేక ఎన్‌కౌంటర్ హత్యలను పరిష్కారాలుగా చూపిస్తాయి. కానీ ఈ ప్రభుత్వం మా పౌరహక్కుల సంఘం దిష్టి బొమ్మను దగ్ధం చేయాలనే ఆలోచనకు రావడం ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా ఆలోచిస్తుందో ప్రజలు గమనించాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ప్రభుత్వం కొనసాగించిన 3 బూటకపు ఎన్ కౌంటర్లపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అందులో పాల్గొన్న పోలీసులు అందరిపై హత్యా నేరం 302 నమోదు చేయాలని అదే విధంగా భవిష్యత్తులో ఎన్ కౌంటర్ హత్యలుండవనే భరోసాను తెలంగాణ ప్రజానీకానికి ఇవ్వాలని పౌరహక్కుల సంఘంగా డిమాండ్ చేస్తుంది. మరొక ముఖ్య విషయం ఇప్పటికే కేంద్రలో ఉన్న అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకుడైన రాహుల్ గాంధీని రాష్ట్రంలో అధికారంలో రాష్ట్ర మంత్రివర్గాన్ని అర్బన్ నక్సలైట్ జాబితాలో చేర్చింది. ప్రభుత్వాలు ఏవైనా సరే ప్రజల కోసం పని చేసినా, ప్రజాస్వామిక హక్కుల కోసం ఉద్యమించినా ప్రభుత్వాలు ఇచ్చే మెడల్సే అర్బన్ నక్సల్స్. అది ఇప్పుడు మీకు కొత్తగా వస్తున్నదేమి కాదు. గతంలోనే కన్నడ నటుడు గిరీష్ కర్నాడ్ తన మెడలో అర్బన్ నక్సల్ అనే బోర్డును తన మెడలో తానే వేసుకున్నాడు. కాబట్టి అధికారంలో ఉన్న పార్టీలు, ప్రభుత్వాలు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయడమే వాటి అంతిమ లక్ష్యంగా ఉండాలి తప్ప దేశంలోని సహజ వనరులను కంపెనీలకు సామ్రాజ్యవాదులకు అప్పగించడానికి దాని కోసం ఆదివాసీల హననాన్ని కొనసాగించే విధంగా ఉంటే ప్రజలు ఎప్పుడూ క్షమించరనే నిజాన్ని గ్రహించాలని ఏ సాయుధ విప్లవాలైనా సరే, ప్రజాస్వామిక పోరాటాల అంతిమ లక్ష్యం ఒక సమసమాజం ఏర్పాడాల్సి ఉంటుందని, దోపిడి ఉండవద్దని ప్రజలందరూ సమానంగా బ్రతకాలనే కోరిక ఉంటుంది. దాన్ని గౌరవించలేని ప్రభుత్వాలు ఎప్పటికైన కాలగర్భంలో కలిసిపోతాయనే సత్యాన్ని చరిత్ర నిరూపించిందని ఈ విషయాలను ప్రభుత్వాలు గ్రహించాలని ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయాలని మరొకసారి పౌరహక్కుల సంఘం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ఎన్కౌంటర్ లేని తెలంగాణను ప్రజలకు అందివ్వడంలో ప్రభుత్వం హక్కుల పునరుద్ధరణనే అంశం నిరూపించబడుతుందని వాస్తవాన్ని ప్రభుత్వం గ్రహించాలి.

**నారాయణ రావు**
ప్రధాన కార్యదర్శి, పౌర హక్కుల సంఘం




# పని వ్యక్తిగత జీవనం

## పని- జీవన సమతుల్యత: చారిత్రిక, సవాళ్లు, సమకాలీన చర్చలు

నేటి ఆధునిక జీవితంలో "పని- "వ్యక్తిగత జీవనం" మధ్య సమతుల్యత కష్టతరం అయింది. పరిశ్రమలు, సాంకేతికత, కార్యాలయ సంస్కృతి వేగంగా మారడం వల్ల పని సమయం మరియు వ్యక్తిగత సమయం మధ్య సరిహద్దులు మాయమవుతున్నాయి. అయితే, ఇది వ్యక్తిగత, సామాజిక అభివృద్ధికి అవరోధంగా మారి, శారీరక, మానసిక ఆరోగ్యంలో సమస్యలు తలెత్తుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు పని-జీవన సమతుల్యతకు చారిత్రకంగా, సామాజికంగా ప్రాధాన్యం ఉన్నది.

**8-8-8 కాన్సెప్ట్:**

పారిశ్రామిక విప్లవం నుండి కార్మిక ఉద్యమాల వరకు: 18వ శతాబ్దం నాటికి పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది. ఈ సమయంలో కార్మికులు పరిశ్రమల్లో, ఘనులలో యజమానుల సంతృప్తిమేరకు విపరీతమైన పని గంటలు చేస్తుండేవారు. శారీరక శ్రమకు విరామం లేకుండా పని చేయించడం ద్వారా వారు తీవ్రంగా ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితుల నేపథ్యంపై 19వ శతాబ్దం మధ్యభాగంలో కార్మికులు 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల కుటుబ అవసరాలకు వ్యక్తిగత అవసరాల కోసం ఉద్యమాలు చేపట్టారు.

ఇది క్రమంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల ఉద్యమాలకు ప్రేరణ ఇచ్చింది. 1886లో అమెరికాలో చోటుచేసుకున్న హెయ్‌మార్కెట్ ఘటన ఈ ఉద్యమానికి ప్రధాన మలుపుగా నిలిచింది. ఇది చివరకు 20వ శతాబ్దం ఆరంభంలో చాలా దేశాల్లో 8 గంటల పని సమయానికి మార్గం సుగమం చేసింది.

ఎన్.ఆర్. నారాయణ మూర్తి, ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యం అభిప్రాయాలు: వామపక్ష దృక్కోణంలో విశ్లేషణ :

ఇటీవల, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్.ఆర్. నారాయణ మూర్తి, భారత కార్మికుల తక్కువ ఉత్పాదకత గురించి వ్యాఖ్యానించారు. భారతీయులు ప్రతి వారం 70 గంటలు పనిచేయాలని ఆయన సూచించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఇది భారత దేశాన్ని వేగంగా అభివృద్ధి దిశగా నడిపించగలదని పేర్కొన్నారు. ఇది వామపక్ష కార్మిక హక్కుల అభిప్రాయాలకు వ్యతిరేకంగా నిలుస్తుంది.

అటు, ఎల్అండ్‌టీ సీఈఓ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యం 40 గంటల పని సమయం పెరిగి, 60 గంటల వరకు రావాలని అభిప్రాయపడ్డారు. ఇది అధిక వేగంతో పని చేయగల సాంకేతికత ఉన్నప్పటికీ, మానవులపై మానసిక, శారీరక ఒత్తిడిని పెంచే సూచనగా భావించవచ్చు. వామపక్ష దృక్కోణంలో వీరి అభిప్రాయాలు కార్మికుల హక్కులను అంగీకరించని వైఖరికి సంకేతంగా భావిస్తున్నారు. కార్మిక హక్కులు నెమ్మదిగా పోరాడి సాధించిన ఫలితాలు. 8 గంటల పని సమయం అనేది కార్మికుల సంక్షేమానికి, వారి కుటుంబ జీవనానికి కీలకం. ఈ హక్కులను పెట్టుబడిదారుల కోసం, పారిశ్రామిక యజమానుల కోసం తిరిగి నిర్లక్ష్యం చేయడం, కార్మికులను ఒత్తిడిలోకి నెడటం వారి శారీరక, మానసిక ఆరోగ్యంతో ఆటలాడుకోవటమేనని వివిధ వర్గాల నుండి విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగులు, కార్మికులు యంత్రాలు కారు నిరంతరం శ్రమించి కంపెనీలకు ఆదాయ సమకూర్చటానికి. వారికి కూడా, విశ్రాంతి, వినోదం అవసరం. భార్య/భర్త పిల్లలు, వృద్ధులైన తలితండ్రుల బాధ్యలు (కుటుంబ బాధ్యతలు) ఉంటాయి. ఈ వర్కర్ల విభజన ఆదాయల మధ్య అంతరాలను మరింతగా పెంచే అవకాశం ఉంది.

పని- జీవన సమతుల్యతకు: మార్గాలు, మిశ్రమ **దృక్కోణాలు:**

ఈ పరిస్థితుల మధ్య పని-జీవన సమతుల్యతకు మార్గం అనుసరించాల్సి ఉంది. సాంకేతికతను సద్వినియోగం చేయడం, కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య పథకాలు, ఇల్లు, పిల్లల చదువులు,ఆరోగ పరిసరాలు,వైద్య సౌకర్యాలు పెంచటం, అదనపు సిబ్బందికి పని కల్పించి ప్రోడక్ట్‌ను అధికంగా ఉత్పత్తి చేయవచ్చును.పని ప్రదేశంలో క్వార్టర్లు, మార్కెట్, రవాణ సౌకర్యాలు కల్పించటం. బోనస్‌లు, అదనపు వేతనం, కుటుంబ సభ్యుల సహకారం, సమన్వయంతో కొంతవరకు పని-జీవన సమతుల్యత సమస్యను కొంత మేరకు పరిష్కరించ వచ్చు. వ్యక్తిగత, సామాజిక ప్రయత్నాలతోనే ఈ సమస్యకు పరిష్కరించటం సాధ్యమవుతుంది. పని ఒత్తిడి తగ్గించి, వ్యక్తిగత అభివృద్ధికి సమయం కేటా యించడం ద్వారా మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.



**డా.కోలాహలం రామ్ కిశోర్.**
9849328496.

### సమకాలీన పరిస్థితేంటి?

ఇప్పటి వరకు 8 గంటల పని సమయం అనేది స్థిరమైన నిబంధనగా ఉన్నప్పటికీ, నేటి ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగింది. ప్రత్యేకంగా, సాంకేతికత వల్ల 'ఆల్వేస్ ఆన్' అనే వర్క్ కల్చర్ పెరగడం ఉద్యోగులను 24/7 పనిచేయవలసిన పరిస్థితికి తీసుకువెళ్ళింది.





# ఆదివాసీల నాగోబా వేళాయే!



### జాతర కథ..

క్రీ.శ 740.. కేస్లాపూర్లో పడియేరు శేషసాయి అనే నాగ భక్తుడుండేవాడు. నాగదేవతను దర్శించుకునేందుకు ఓసారి నాగలోకానికి వెళ్లాడు. నాగలోక ద్వారపాలకులు శేషసాయిని అడ్డుకొని దర్శనానికి వీల్లేదన్నారు. నిరుత్సాహానికిగురై తిరిగి ద్వారా లను తాకుతాడు. తన ద్వారాలను సామాన్య మానవుడు తాకిన విషయం తెలుకున్న నాగరాజు కోపంతో రగిలిపోతాడు! ఈ సంగతి తెలుసుకున్న శేషసాయి ప్రాణభయం పట్టుకొని.. తనకు తెలిసిన పురోహితుడు (పధాన్ పడమార్)ని కలిసి నాగరాజును శాంతింప జేసే మార్గం తెలుసుకున్నాడు. ఏడు కడవల ఆవుపాల తోపాటు పెరుగు,నెయ్యి, తేనె, బెల్లం, పెసరపప్పు తదితర ఏడురకాల నైవేద్యాలు సమర్పించి, 125 గ్రామాల మీదుగా పయనిస్తూ, పవిత్ర గోదావరినీటిని తీసుకొచ్చి నాగరాజుకు అభిషేకం చేశాడు. ఆయన భక్తికి మెచ్చిన నాగరాజు కేస్లాపూర్లో శాశ్వత నివాసమేర్పరు చుకున్నాడు. ఆ స్థలమే నాగోబాగా ప్రసిద్ధికెక్కింది. ఆనాటి నుంచి ప్రతి సంవత్సరం నాగరాజు విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్నారు గిరిజనులు!

పుష్య మాసం మొదలు అయ్యింది. గిరిపుత్రుల ఎన్నో జాతరాలకు కాలం ఇది! ఇందులో నాగోబా జాతర కు ఒక పెద్ద చరిత్రే ఉన్నది.డిసెంబర్ 31 అర్ధ రాత్రి నుంచి, జనవరి ఒకటి నుంచి పూజలు మొదలు అవుతాయి. ఆదివాసీల, సంస్క్రతి, సంప్రదాయాలకు అద్దం పట్టే జాతర లు పూజలివి! పాలకులు ఎవరు మారినా ఆదివాసీలా మౌలిక సమస్యలు కూడ తీరని పరిస్థితి ఉన్నది. వైద్య, విద్య సౌకర్యాలు నేటికీ ఆమడ దూరమే అనేపరిస్థితి ఉంది. పౌష్టిక ఆహార లోపం తో, రక్తహీనతతో మరణిస్తున్న పసిపిల్లలు, ఉపాధి లేక ఇల్లుగడవని పరిస్థితి నేటికీ ఉన్నది.దర్బార్ సభను కూడ నిర్వహించడం జరుగుతుంది.గత ఏడాది రాష్ట్ర మంత్రి సీతక్క రెండు రోజుల ముందు నుంచే ఏర్పాట్లను జిల్లా లో ఉండి నేరుగా పర్యవేక్షించారు. ఒక పూట సీఎం రేవంత్ రెడ్డి కూడ వచ్చారు. ఈ సారి ప్రోగ్రాం ఫిక్స్ కాలేదు.పుష్య అమావాస్య రోజు.. లోకమంతా నలుపు రంగు పులుముకుంటుంది..

అదే చీకటిలో వెలుగులు వెతుకుతారు ఆదివాసీలు నిష్ఠగా నాగదేవునికి దీపారాధన చేసి పూజిస్తారు. పవిత్ర గంగాజలంతో అభిషేకిస్తారు! కన్నుల పండువగా జాతర మూడు రోజులపాటు నిర్వహిస్తారు! ప్రజాదర్బార్, బేటింగ్‌లతో సాగే జాతరే.. నాగోబా! రాత్రి పవిత్ర గోదానదీ జలాభిషేకం అనంతరం జాతర మొదలయింది. తొలి నుంచి వస్తున్న ఆచారాలకి అనుగుణంగా జన్నారం మండలం కలమడుగుకు సమీపంగా పారే గోదావరి నుంచి ప్రత్యేకమైన కుండలలో జలాన్ని తీసుకువస్తారు మేస్రం కులస్తులు! వాటితో నాగోబా దైవానికి అభిషేకం జరపడంతో జాతర మొదలవుతుంది. రాత్రంతా నాగదైవానికి మహాపూజ నిర్వహిస్తారు. అది మొదలు వరుసగా మూడు రోజులపాటు కోలాహలంగా జాతర కొనసాగుతుంది. వేడుకల అనంతర ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. దీనికి స్థానిక ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు జిల్లా అధికారులందరూ హాజరవుతారు.దర్బార్లో గిరిజనులు తమ సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కరించుకునే వీలుంది. పుష్య మాసంలో వచ్చే పౌర్ణమి నాడు మేస్రం వంశీయులు 20 మంది వెంటరాగా కొత్త కుండలతో గౌడిసిర్యాల గిరిజనులు కడెం పరిసర మండలంలోని ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గోదావరి జలాన్ని తీసుకువచ్చేందుకు బయలుదేరుతారు. దీంతో జాతర ప్రారంభమైనట్టే. ఆ జలాన్ని తీసుకురావడానికి కెస్లాపూర్ నుంచి గోదావరి దాకా కాలినడకన 80 కిలోమీటర్లు వెళ్తారు. కెస్లాపూర్ చేరుకొని జాతర ప్రాంగణంలోని గిరిజనులు చెప్పుకునే ప్రాశస్త్యం గల మర్రి చెట్టు కింద విడిదిచేసి అమావాస్య రోజు రాత్రి నాగోబాకు కొత్త కుండల్లో గోదావరి నుంచి తెచ్చిన నీళ్లతో అభిషేకం చేస్తారు. తరువాతే క్షీరాభిషేకం చేసి గిరిజన ఆచారాల మేరకు పూజలు నిర్వహిస్తారు. 3 సంవత్సరాలకొకసారి పూజారిని మార్చడం ఆనవాయితీ. జాతరకు వచ్చే మేస్రం వంశీయులు వేలాది మంది ఉన్నా వారు వంట చేసుకునేది మాత్రం 22 పొయ్యిల మీదే. ఈ పొయ్యిలు ఎక్కడపడితే అక్కడ పెట్టడానికి వీల్లేదు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ లోపల, గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు (దుగుడు) ఉన్నాయి. ఆ దీపాల కాంతుల వెలుగులో 22 పొయ్యిల్లో మేస్రం వంశీయుల వంతుల వారిగా వంటలు చేసుకుంటారు. మిగితా జాతుల వారు ఎక్కడైనా వంట చేసుకోవచ్చు. జాతర సందర్భంగా ఏర్పాటయ్యే దర్బార్కు ఒక ప్రత్యేకత, చరిత్ర ఉన్నాయి. 65 ఏడేళ్ల క్రితం గ్రామాలకు మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరికులంటేనే ఆదివాసులు పరుగెత్తేవారు. గిరిజనుల వద్దకు అధికారులెవరు వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం.. విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి కొమురం భీం మరణించిన సంఘటన జరిగింది. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ నిజాం ప్రభువులు గిరిజన ప్రాంతాల పరిస్థితులు, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్‌ను ఆదిలాబాద్ జిల్లాకు పంపారు. ఆయన దృష్టి జాతరపై పడింది. కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు జాతరలో దర్బార్ ఏర్పాటు చేయాలని అనుకున్నాడాయన. దీన్ని ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ 1946లో మొదట నిర్వహించాడు. స్వాతంత్రం వచ్చిన తరువాత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. జాతర చివరి రోజున జరిగే ఈ దర్బార్కు గిరిజన పెద్దలు, తెగల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతూ ఉంటారు. నాగోబా పూజల అనంతరం నాగోబా ఆలయ ఆవరణలో ఉన్న పుట్టను మట్టితో మెత్తడంలో మేస్రం వంశీయుల అల్లుళ్లకు పెద్దపీట వేస్తారు. అల్లుళ్ల మట్టిని కాళ్లతో తొక్కి మెత్తగా చేస్తే కూతుళ్ల ఆ మట్టితో పుట్టను మెత్తి (అలికి) మొక్కులు తీర్చుకుంటారు. అల్లుళ్ల మట్టిని తొక్కినందుకు వారికి ప్రత్యేక నజరానా అందజేయడం సంప్రదాయం. ఈ జాతరకు మన రాష్ట్రం నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు.

**సిరికొండ... కుండలు-**

ఇచ్చోడ మండలం సిరికొండలోని గుగ్గిల్ల వంశీయులు మాత్రమే నాగోబా కోసం కుండలు తయారుచేస్తారు. ఇది కూడా ఆచారంలో భాగమే! గుగ్గిల్ల వంశీయులకు మెస్రం వంశీయులమధ్య తరతరాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి! పుష్యమాసంలో నెలవంక కనిపించిన తరువాత మెస్రం వంశీయులు ఎడ్ల బండ్లలో సిరికొండకు వస్తారు. అక్కడి గుగ్గిల్ల వంశస్థుడైన కుమ్మరి గుగ్గిల్ల పెద్ద రాజన్న ఇంటికి చేరుకొని కుండలు తయారు చేయాలని కోరుతారు. వంటల కోసం రెండు పెద్ద కుండలు, (కాగులు), వాటిపై కప్పిపెట్టేందుకు పాత్ర (చిప్పలు), దీపాంతలు, నీటికుండలు కలిపి సుమారు 130కి పైగా కుండల తయారీకి ఆర్డర్ ఇస్తారు. మేస్రం వంశీయులు ఈ కుండల్లోనే గంగా జలాన్ని తీసుకురావడమే కాకుండా, వంట చేసి జాతరలో భక్తులకు భోజనం పెడతారు.

**నాగోబా పూజా విధానం :**

గోదావరి నది నుంచి తీసుకొచ్చిన జలంతో నాగోబా విగ్రహాన్ని శుభ్రపరుస్తారు. ఆలయాన్నంతా శుద్ధి చేస్తారు. బాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజ సమయంలో మొలకెత్తిన నవధాన్యాలను తెస్తారు. ఒక రాగి చెంబులో పాలను తీసుకుంటారు. నవధాన్యాలు, మొలకలు, పాలు అన్నిటికీ ఒక కొత్త రుమాలుతో కప్పి పుట్టపైన ఉంచుతారు. పుట్టమీది రుమాలు 'పైకెత్తినట్లు' కనిపిస్తే పూజా కార్యక్షికమాన్ని ఆరంభిస్తారు. ఇప్పటికీ నాగదేవుడు రాగి చెంబులోని పాలు తాగుతాడనే విశ్వాసం వారిలో ఉంది. పూజా కార్యక్రమంలో పాట్లాల్, గయిక్ వాడి, హవాల్ దార్ మొదలైన వారు పాల్గొంటారు.

మేస్రం వంశస్థుల్లో వివాహమైన నూతన వధువులను తప్పక కేస్లాపూర్లో నాగోబా దేవుని వద్దకు తీసుకెళతారు. ఆమె చేత ఆ దేవునికి పూజ చేయించి వధువును పరిచయం చేస్తారు. దీన్నే 'భేటింగ్ కీయ్ వాల్' అంటారు. ఎప్పటి వరకైతే మెస్రం తెగ వధువు ఈ పరిచయ వేదికలో పాల్గొనదో అప్పటి దాకా వారు నాగోబా దేవుణ్ని చూడడం, పూజించడం నిషిద్ధం. వధువులు ఇంటి నుంచి ఎడ్లబండి వెనుక వెదురు బుట్టలో పూజ సామాగ్రి పట్టుకొని, కాలినడకన బయలుదేరతారు. కేస్లాపూర్లోని నాగోబా గుడిని చేరుకుంటారు. పరిచయం చేయాల్సిన వధువులను 'భేటి కొరియాడ్' అని పిలుస్తారు. వధువులు ఇద్దరు చొప్పున జతలుగా ఏర్పడి ముఖం నిండా తెల్లటి దుస్తులతో ముసుగు ధరిస్తారు. పూజా కార్యక్రమానికి ముందు నాగోబా దేవుని దగ్గరకు వారిని తీసుకెళ్లి పరిచయం చేస్తారు. అక్కడి నుంచి శ్యాంపూర్లోని (బోడుందేవ్) జాతర అయ్యాక ఎవరి గృహాలకు వాళ్లు వెళతారు.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
సామాజిక, రాజకీయ విశ్లేషకులు
9951865223,

### ప్రజాకవి వేమన్న..!!

వేమన పద్యము రాని తెలుగువాడు
వానకు తడవని వారు ఉండరు
అలాంటి పదాలతో అలరించి
ఆటవెలదిలో సూక్తులను సృజించే...

సమాజంలోని రుగ్మతలను
పద్యములో తూర్పారబట్టిన మనో
వైజ్ఞానికుడు
సమకాలీన వ్యవస్థపై తిరుగుబాటు
చేసిన
విప్లవ సామాజిక సంఘసంస్కర్త..

మొదట్లో భోగ లాలసుడుగా తిరిగే
ఆత్మజ్ఞానము పొంది సాధుత్వము
పొందే
సర్వస్వం త్యజించి యోగిగా మారే
సామాజిక చైతన్యానికి అక్షరాన్ని
మలిచే..

పద్యాల ద్వారా తత్వాన్ని బోధించే
ఆత్మ జ్యోతిని వెలిగించిన దీపము
మిత్రుడు అభిరాముడికి శాశ్వత కీర్తి
కలిగించే
తెలుగు సాహిత్యములో
అజరామరముగా నిలిచే..

లోకనీతులను సులభముగా
అందించి
చైతన్యానికి మారుపేరుగా నిలిచి
కవిత్వములో అన్ని అంశాలు
సృజించి
తనకంటూ ఒక ప్రత్యేకత
నిరూపించుకునే..

కుటుంబ వ్యవస్థ లోని లోటు పాట్లు
మతము పేరిట జరిగే అరాచకాలు
దొంగ సన్యాసుల మాయ లీలలు
ప్రజల ముందుంచి అజ్ఞానాన్ని
పటాపంచలు చేసే..

ప్రజల హృదయాలకు
హత్తుకునేటట్లు
అచ్చమైన తెలుగు పదాలతో
అలరించే
స్పష్టమైన భాషలో సూటిగా సత్యాన్ని
వెలిబుచ్చే
శక్తివంతమైన మాట జన
హృదయాల్లో తిష్టవేసే..

సామ్యవాదాన్ని చాటిన ప్రజాకవి
ఆట వెలదిలో అద్భుత నిర్మాణం
గావించ
దీటైన ఉపమానాలతో సత్యాన్ని
ప్రకటించి
ముచ్చటైన మూడో పాదముతో
ముగింపు పలికే..

**కొప్పుల ప్రసాద్**
నంద్యాల
9885066236

### రాజకీయం!

ఇంట్లో ఒకరికి
ఒంట్లో బాగాలేదు!
మిగిలిన సభ్యుల
మానసిక స్థితి?
పండగ వచ్చింది
చేసుకోగలరా?
కారణం ఏంటి?
వాళ్ళరక్తబంధం!
ప్రేమ'పాశం'తో ముడి!
కళ్ళలో కన్నీటి తడి!
పండగ కంటే
'పాశం' గొప్పది!
మనుషుల్లోనే కాదు!
జీవకోటి అంతా
తమజాతి కోసం అవి
దు:ఖిస్తూనే ఉంటాయి!
కాకులు కోతులు...
నోరులేని జాతులు
తమ జాతికోసం పడే
దుఖాన్ని చూసాం!
మానవజాతి సంగతి?
అంతా ఒక్కటి కాదా?
ఎవ్వరు ఎలాపోయినా
కుటుంబానికే పరిమితం!
సృష్టి సహజత్వానికి
మనిషి విరుద్ధం!
ఏమిటీ విచిత్రం?
ఎందుకిలా ఉన్నాడు?
ఊరంతా పండుగ!
ఒకరింట్లో విషాదం!
ఊరంతా పంచుకోదు!
ఎవరితిప్పలు వారివి!
మనిషి జీవితం
ఇలా'ట్యూన్'ఐంది!
కులాలుగా మతాలుగా
సృష్టికి విరుద్ధంగా!
సమాజ నిర్మాణం ఇది!
ప్రేమలు దు:ఖాలు
కుటుంబం వరకే
ఎవరికుటుంబంవారిది!
ఇది వీడి కల్పనే!
సహజత్వానికి భిన్నంగా
మనిషి జీవితం!
ప్రేమల్ని కన్నీళ్లను
కట్టడిచేసింది ఎవరు?
సహజ సంపదలన్నీ
కొందరి చేతుల్లోనే!
ఇదే అసలు కారణం!
దీనిపేరే రాజకీయం!!
మార్చాలి మారాలి
రాజకీయం మారాలి!
జాతీయత కాదు!
ఇప్పుడు అంతర్జాతీయత!
దేశాలన్నీ ఏకం!
అన్నిదేశాల్లో అందరం!
యుద్ధం సైన్యం వద్దు!
మార్చాలి రాజకీయం!!
అనురాగ స్పర్శతో
నిండిపోవాలి రాజకీయం!
సహజత్వానికి దగ్గరగా
మనిషి కోసం మనిషి!

-తమ్మినేని అక్కిరాజు

# పదేళ్ల కేసీఆర్ పాలనలో అన్ని అక్రమాలే..

- అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ

**నందిగామ, జనవరి 18 (జనంసాక్షి) :** గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యను, క్రీడలను నిర్వీర్యం చేసి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో నేరుగా ప్రభుత్వ అధికారులు ప్రజల ఇళ్ల వద్దకు రావడం గర్వపడాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రతా కార్డు, రైతు భరోసా, ఇందిర ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు లాంటి సంక్షేమ పథకాల సర్వేలో భాగంగా అప్పరెడ్డి గూడ, వీర్లపల్లి, మొదల్ల గూడ, మజీద్ మామిడిపల్లిలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి మాట్లాడారు. మాయల మరాటి,



మోసకారి కెసిఆర్ కూతురు ఢిల్లీ లిక్కర్ స్కామ్స్ కేసులో, ఈ కార్ ఫార్ములా రేసులో తనయుడు రేపో మాపో జైలుకెళ్లన్నారని జోష్యం చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా 6 గ్యారంటీ పథకాల అమలు కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రేషన్ కార్డుల సర్వేల్లో వెళ్లిన ప్రతి ఇంట్లో మహిళలు ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, జిల్లెల్ల రామ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, ఆగీర్ రవికుమార్, పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, జాలూరి రాజు, సీతారాం, ప్రభు, ఎం. ప్రభాకర్, సత్యనారాయణ, మంకాల శ్రీశైలం, జినుగుంట్ల నవీన్ గౌడ్, చీకూర్తి సుదర్శన్, బుగ్గ శ్రవణ్, అన్వర్, ఆవుల శివ, బి జంగయ్య గౌడ్, సి,కృష్ణ గౌడ్, గడ్డం జంగయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో పెద్దగూడెంకు ఆర్టీసీ బస్సు



**భూదాన్ పోచంపల్లి, జనవరి 18 (జనంసాక్షి) :** మండలంలోని పెద్దగూడెం గ్రామంలోని ప్రజలు గ్రామానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.
స్థానిక నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే పెద్దగూడెం నుండి కోఠి ఉమెన్స్ కాలేజీ వరకు బస్సులు ప్రారంభించారు. గ్రామానికి బస్సు రావడంతో గ్రామ ప్రజలు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు.

# జనంతోనే 'జనంసాక్షి'



- మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి) :** అనతి కాలంలోనే జనం గుండెల్లో నిలిచేలా వార్త కథనాలు పాఠకులకు అందిస్తూ జనం సాక్షి దినపత్రిక ప్రజాదారణ పొందుతుందని తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ పేర్కొన్నారు.
శనివారం సదాశివపేట పట్టణంలోని మంజీరా సమాఖ్య కార్యాలయంలో 'జనం సాక్షి' దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ రైతులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ జనం సాక్షి దినపత్రిక పాఠకులను మెప్పిస్తూ ప్రజలకు ఉపయోగపడే కథనాలు రాయడంలో ముందు వరసలో ఉందన్నారు. కేవలం రాజకీయ కథనాలు కాకుండా ఆధ్యాత్మిక, సామాజిక వార్తా కథనాలు అందిస్తూ పాఠకుల కు దగ్గరవుతుందన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో నాయకులు గంట శివయ్య, ప్రమోద్ రాములు శివానంద్, రాం రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు, జగదీశ్వర్, సంగమేశ్వర్, రాయికోడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ కురుమ పాల్గొన్నారు.

# సమాజ రుగ్మతలపై జనంపక్షం జనంసాక్షి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మాడ్గులపల్లి, జనవరి 18 (జనంసాక్షి) :** సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు తెలంగాణ స్వరాష్ట్రసమరయోదపత్రిక జనం సాక్షి దినపత్రికజనపక్షం వహించడంఅభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం, తోపుచర్ల గ్రామంలో నిర్వహించిన మనఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో తెలంగాణ స్వరాష్ట్ర సమరయోదపత్రిక జనంసాక్షి దినపత్రిక ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన సాక్షి దినపత్రిక సామాన్య జనాల పక్షాన నిలబడాలని ఆయన కోరారు.
ప్రజా సమస్యలపైరాజీలేని అక్షరపోరాటమే ధ్యేయంగా వినూత్న కథనాలను ప్రచురిస్తూ అనతికాలంలోనే పాఠకుల ప్రేమాభిమానాలను చూరాగొన్న తెలంగాణ స్వరాష్ట్ర సమరయోదపత్రిక జనంసాక్షి భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే



ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనంసాక్షి దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి,, తోపుచర్ల గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని నిరంజన్,, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, గున్ రెడ్డి లలిత నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల తీరుకు ప్రజలు బేజారు

- ఇండోర్ స్టేడియం నుండి వెలువడే కాలుష్యం
- కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌కు ఫిర్యాదు
- ప్రజా సంఘాలు, వాకర్స్ ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

**గద్వాల నడిగడ్డ, జనవరి 18 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రాజధానికి విసిరేసినట్లు ఉన్న జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లాస్థాయి అధికారుల మాటలు కూడా ఇక్కడ చెల్లవని ఇక్కడ నియంత పాలన నడుస్తుందని ప్రజల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నడిబొడ్డున చింతలపేట దగ్గరి ఇండోర్ స్టేడియంలో అనంత ఫంక్షన్ హాల్ వారు ఎక్సాస్ట్ ఫ్యాన్స్ పెట్టడం వలన వాకర్స్‌కి, క్రీడా కారులకు ఇబ్బంది కలుగుతున్నదని, అక్కడే కొత్త బావి కబ్జాకు గురైన విషయాన్ని





కూడా స్థానిక కలెక్టర్, ఎంఎల్ఏ, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కు అర్జీలు ఇచ్చిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలేదని, అనంత ఫంక్షన్ హాల్ నుండి వచ్చే విషవాయులు వాకర్స్ తో పాటు అక్కడ క్రీడలకు ఇబ్బందిగా ఉందని, ఇండోర్ స్టేడియంకి సంబంధించిన కమర్షియల్ రూమ్స్ కూడా రాజకీయ నాయకులు ఎవ్వరికి కిరాయికి ఇవ్వకుండా అడ్డగిస్తున్నారని ఈ విషయాలను పై అధికారులకు తెలిపిన స్పందించడం లేదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్,వాకర్స్ అసోసియేషన్, పౌర హక్కుల సంఘం, సిపిఐ వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరినట్లు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ శంకర ప్రభాకర్ తెలిపారు.

## మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- మహిళలు స్వయం కృషితో ఎదగాలి



**చింతపల్లి, జనవరి 18 (జనంసాక్షి) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి వారి ప్రగతికి బాటలు వేస్తుందని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలానికి చెందిన అక్బరి బేగం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ లో శిక్షణ తీసుకొని సర్టిఫికెట్ ను శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి కల్పించడంతో పాటు వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమల ఏర్పాటుతో మహిళల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే పరిశ్రమలపై అవగాహనతో పాటు ధైర్యం ఉంటేనే విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, సహకార సంఘం చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహంగీర్,ఎండి రియాజ్ పాషా, సలీం, ముషవర్, చేట్లపల్లి హరిప్రసాద్, పాల్గొన్నారు.

## డ్రాప్ అవుట్ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

**గద్వాల నడిగడ్డ, జనవరి 18 (జనంసాక్షి) :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్ - కార్యక్రమంలో భాగంగా సంబంధిత శాఖల సమన్వయంతో రెండు టీంలుగా నిర్వహిస్తూ డ్రాప్ అవుట్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు జిల్లా సంక్షేమ అధికారిని సునంద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న టీం- ఏ గట్టు మండలంలో 10 మంది పిల్లల్ని, టీం -బి కేటిదొడ్డి మండలంలో 14 మంది పిల్లల్ని, 16వ తేదీన టీం- ఏ ధరూర్ మండలంలో 22 మంది పిల్లల్ని టీం- బి మల్దకల్ మండలంలో 20 మంది పిల్లల్ని, 17వ తేదీన టీం - ఏ ఐజ మండలంలో 8 మంది పిల్లల్ని టీం- బి వడ్డేపల్లి మండలంలో 9 మంది పిల్లలను మూడు రోజులలో బాలురు 61, బాలికలు 22 ,మొత్తం 83 మంది పిల్లల ఇండ్లను సందర్శించి వారందరికి బడికి వెళ్లి చదువుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చి బడికి వెళ్లే విధంగా చేయడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీమ్లను ఏర్పాటు చేసి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి పిల్లలు పాఠశాలలో చదువుకునే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## సారు..నా ఓటు తీసేశారు..

- ఎమ్మెల్యేను మొర పట్టుకున్న మొదల్లగూడెం మహిళ

**నందిగామ, జనవరి 18 (జనంసాక్షి) :** సార్ ..నేనేం పాపం చేశాను.. మీకు ఓటేసిన పాపానికి నా ఓటు తీసేశారు. ఓటు లేకపోతే చచ్చిందాన్ని అంటారు. ఇక నాకు దిక్కెవరు. నాకు ఓటు హక్కు కల్పించమని నందిగామ మండలం మోదల్లగూడ గ్రామానికి చెందిన సక్కుబాయి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మొరపెట్టుకున్నారు. రేషన్ కార్డుల సర్వే నిమిత్తం అప్పరెడ్డి గూడ, వీర్లపల్లి, మొదల్లగూడ, మామిడిపల్లి గ్రామాలకు చెందిన రేషన్ కార్డు లేని నిరుపేదల ఇండ్లకు వెళ్లి స్వయంగా వారితో మాట్లాడారు.



మా గూడెంలో రాక్షస పాలన సాగుతుందని, కాంగ్రెస్‌కు ఓటేసినందుకు లిస్టులో నుండి నా పేరు తొలగించారని సక్కుబాయి దీనవదనతో ఎమ్మెల్యేను ప్రాధేయపడింది. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే నందిగామ తహసిల్దార్ కు ఫోన్ చేసి ఫైర్ అయ్యారు. మొదల్ల గూ డలో సక్కుబాయి అనే బాధితురాలి ఓటు తొలగించారని, తక్షణమే విచారణ జరిపి ఆమెకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఆమెకు ఓటు హక్కు కల్పించాలని లేనియెడల సీరియస్ యాక్షన్ ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు.

# ప్రజా ప్రయోజనాల కోసం త్యాగం చేయండి

- బ్రిడ్జి నిర్మాణ నిర్వాహకుల త్యాగం మరువలేం
- ప్రభుత్వపరంగా వారికి న్యాయం చేస్తాం
- తెలంగాణ రాష్ట్ర శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :** వికారాబాద్ పట్టణ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందరూ సహకరించాలని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.వికారాబాద్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు లో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్వాసితులతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాసితులతో మాట్లాడుతూ.... రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు ఎలాంటి నష్టం జరగకుండా పరిహారాన్ని అందించి న్యాయం చేకూరుస్తానన్నారు. .ప్రజాప్రయోజనాల దృష్ట్యా ప్రజలకు ఉపయోగపడే రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరగాలని అన్నారు,లక్షలాది మంది ప్రజలకు



ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. భూనిర్వాసితులు చేస్తున్న త్యాగానికి వెల కట్టలేమని, మీ బాధను అర్థం చేసుకుని మీకు అన్ని విధాలుగా న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకే క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థల సేకరణ చేపడతామని ఆయన తెలిపారు.
ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి, వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర , తాహశిల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నార్సింగ్ మున్సిపాలిటీలో రూ.7.60 కోట్లతో అభివృద్ధి పనులు



**రాజేంద్రనగర్, జనవరి 18 (జనంసాక్షి) ::** నార్సింగి మునిసిపాలిటీ పరిధిలో గల 4, 5, 6, 7వ వార్డులలో రూ.7.60 కోట్లతో కమ్యూనిటీ హాల్స్, మోడ్రన్ టాయిలెట్స్ సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులను నార్సింగ్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ గోపాల విజయ్, నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ ఛైర్మన్ కోట వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ ఛైర్మన్ తలారి మల్లేష, కౌన్సిలర్లు అరికె దుర్గేష్ యాదవ్, గంగిడి శివా రెడ్డి, పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్, కె.లక్ష్మీ ప్రవల్లిక కిరణ్, గున్నాల అమరేందర్ రెడ్డి, జి.వెంకటేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, డిఈ. నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 జనవరి 2025

# బ్యాంకుల భద్రత కోసం పోలీసు వారి సూచనలు పాటించాలి

- **నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి**
- **రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**





**మల్కాజిగిరి, జనవరి 18 (జనంసాక్షి) :** బ్యాంకుల భద్రత కోసం పోలీసు వారి సూచనలు తప్పక పాటించి అవాంచిత సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పుడు పోలీసు వారికి సమాచారం అందించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు బ్యాంకుల ప్రధాన అధికారులకు సూచించారు. ఇటీవల రాయపర్తి, బీదర్, మంగళూరులో బ్యాంకు దోపిడీ సంఘటనల నేపథ్యంలో ముందస్తు నేర నివారణ చర్యలో భాగంగా నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో బ్యాంక్ ల ప్రధాన అధికారులు ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి మరియు బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి బ్యాంకులు ఏ విధమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారని బ్యాంకు ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని మరియు వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే ఆధారపడతారని తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనలు బ్యాంకుల భద్రత యొక్క బలహీనతలను బయటపెట్టాయని, పోలీసు శాఖ ఎన్ని భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, తమవంతుగా గస్తీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ బ్యాంకులు పాటిస్తున్న పాతకాలపు లోపభూయిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు మరియు అజాగ్రత్త చర్యల మూలంగా కొన్ని బ్యాంకు దోపిడీల వంటి నేరాలు పునరావృతం అవుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఇటీవలి ఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 489 బ్యాంకులను తమ అధికారులు సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించినట్లు పేర్కొన్నారు. నాణ్యత లేని బ్యాంకు భవనాలు, బలహీనమైన భద్రతా ఏర్పాట్లు, లాకింగ్ వ్యవస్థ, సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా లేకపోవడం లేదా అసలు నియమించుకోకపోవడం, పాత కాలం నాటి అలారం వ్యవస్థ, సీసీటీవీలు లేకపోవడం, డేటా ఫుటేజ్ సింగిల్ బ్యాకప్ మాత్రమే ఉండడం వంటి లోపాలు కలిగిన బ్యాంకులను గుర్తించి, తీసుకోవలసిన చర్యలను కమిషనర్ బ్యాంకుల ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. బ్యాంకుల ప్రతినిధులకు భద్రతా పరమైన మౌలిక సదుపాయాల గురించి పలు విలువైన సూచనలు చేశారు. బ్యాంకు ప్రాంగణంలో అవసరమైన అన్నిచోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని, దొంగతనాల వంటి నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడటమే కాక బ్యాంకు దోపిడీల వంటి తీవ్రమైన నేరాల పరిశోధనలో సీసీటీవీ ఫుటేజ్ అతి ముఖ్యమైన సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బ్యాంకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, క్యాష్ కౌంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లతో సహా అన్ని ముఖ్యమైన ప్రాంతాలను కవర్ చేసేలా సీసీటీవీ కెమెరాలు అమర్చాలని, ఫుటేజ్ క్లౌడ్ నిల్వ ఉండేలా చూసుకోవాలని, బ్యాటరీతో పనిచేసే స్టోరేజ్ కలిగిన రహస్య కెమెరాలను అమర్చాలని సూచించారు. తెలంగాణ ప్రజా భద్రతా చట్టంలో నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ట్రెజరీ యొక్క సాంకేతిక భద్రత ఆర్బీఐ సూచించిన కనీస ప్రమాణాల కంటే తక్కువగా ఉండకూడదని పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు నిరోధించడానికి కిటికీలకు గ్రిల్స్ ఉండాలని, వాహన దాడులను నిరోధించడానికి కంచెలు, గేట్లు, బొల్లార్డ్‌లు, వాహన బారికేడ్‌ల వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనధికారిక యాక్సెస్ నిరోధించడానికి ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, నూతన భద్రతాపరమైన పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. తమ బ్యాంకులను సైబర్ నేరగాళ్ళ నుంచి రక్షించుకోవడానికి తమ సాఫ్ట్వేర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. ఏటీఎంలలో డబ్బు నింపే వాహనాలకు రక్షణగా నిర్దేశిత నియమాలకు అనుగుణంగా శిక్షణ తీసుకున్న సిబ్బందిని కాపలాగా పంపాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్, డిసిపి మల్కాజిగిరి పద్మజ, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటి రమణా రెడ్డి, డిసిపి ఎస్ఓటి మురళీధర్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్, ఏసీపీ సీసీఆర్బి రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లోన్ యాప్‌ల వేధింపులతో యువకుడి ఆత్మహత్యాయత్నం



**ఇల్లందు, జనవరి 18 (జనంసాక్షి) :** ఆన్లైన్ లోన్ యాప్ వేధింపులతో ఇల్లందు పట్టణం నెంబర్ 2 బస్తికి చెందిన లోద్ సంతోష్ (21) శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. ఆన్ లైన్ లోన్ యాప్ ల ద్వారా 90 వేల రూపాయలు లోన్ తీసుకొని నెలవారీగా కడుతూ వస్తూ 48 వేల వరకు లోన్ క్లియర్ చేయడం జరిగింది. అతని ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోయేసరికి లోన్ కట్టకపోవడంతో లోన్ యాప్ నిర్వాహకులు నిత్యం ఫోనులు చేస్తూ వేధించడం మొదలుపెట్టారు. లోన్ కట్టకపోతే కుటుంబ సభ్యుల ఫోటోలను మార్ఫింగ్ చేసి తెలిసిన వారందరికీ పంపుతామని బెదిరించారు. నా వల్ల నా కుటుంబ పరువు పోతుందని బాధతో శుక్రవారం రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు ఆ యువకుడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## దమ్మపేటలో ఉద్రిక్తత వాతావరణం





**దమ్మపేట, జనవరి 18 (జనంసాక్షి) :** దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించిన ఇళ్లను కొందరు పేదలు ఆక్రమించారు. స్థానిక రెవెన్యూ అధికారులు పోలీసు సిబ్బందితో ఆక్రమణదారులు నిర్మించిన గుడిసెలను తొలగించేందుకు ప్రయత్నించగా పోలీసులకు గుడిసెలలో జనాలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసుల విధికి ఆటంకం కలిగించిన కొందరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. తమ గుడిసెలను తొలగిస్తున్నారని ఆవేదనతో కొందరు ఒంటిపై పెట్రోల్ డీజిల్ పోసుకొవడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ ఘర్షణ నేపథ్యంలో ఒక మహిళ స్పృహ కోల్పోయి పడిపోగా పోలీసులు తమ వాహనంలో వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు.

## పదోన్నతి బాధ్యత పెంచుతుంది

- **జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :** ఉద్యోగులకు పదోన్నతులు బాధ్యతను మరింత పెంచుతాయని జిల్లా ఎస్పి. యోగేష్ గౌతం అన్నారు. నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో కమ్యూనికేషన్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న గోపాల్ కు ఏ ఆర్ఎస్సైగా ప్రమోషన్ పొందారు. మహబూబ్నగర్ జిల్లాలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ప్రమోషన్ పొంది బదిలీ పై నారాయణ పేట జిల్లాకు వచ్చిన ఇసాక్, సురేష్ లు ఏ ఆర్ ఎస్సై లుగా ప్రమోషన్ పొంది నారాయణపేట జిల్లాకు వచ్చారు. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వారికి వన్ స్టార్ ర్యాంక్ ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది అని అన్నారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచే స్తూ ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు.

# బ్యాంకు సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- **మండల మహిళ సమాఖ్య సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన**
- **మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ**



**వనపర్తి బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మిషన్ శక్తి లో భాగంగా ఘణపూర్ మండలంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత పై మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలగు పథకాల గురించి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10 ఏళ్ల లోపు బాలికలకు పొదుపు ఖాతాలను తెరవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థిక అక్షరాస్యతను సాధించాలని కోరారు. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, ఏపిఎం రాంబాబు, సఖి కేంద్రం కేస్ వర్కర్ శ్రావణి, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి లీల, వివోఏలు, ఈసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులాన్ని బీసీ డీ నుండి బీసీ ఏకి మార్చాలి

- **చేవెళ్ల నుండి ముదిరాజ్ ప్రజా చైతన్య యాత్ర**



**చేవెళ్ల, జనవరి 18 (జనంసాక్షి) :** ముదిరాజ్ కులాన్ని బీసీ డి నుండి బీసీ ఏకి మార్చాలని నినాదంతో శనివారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలో జరిగిన డా. శివ ముదిరాజ్ బస్సు యాత్రను చేవెళ్ల నియోజకవర్గంలోని ముదిరాజ్ సోదరులు అందరు పాల్గొని విజయవంతం చేసారు. అనంతరం డా. శివ ముదిరాజ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ కు మారుస్తా అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. బిసి ముదిరాజ్ లకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ముదిరాజ్ కార్పొరేషన్ కు రూ. 2000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కులగణన అనంతరం ముదిరాజ్ కులానికి శాసన సభ సీట్ల కేటాయింపు కూడా చేయాలని కోరారు బీసీ లకు 42% రిజర్వేషన్ ఇస్తానని అన్న హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఊరడి నర్సింలు, తెలుగు శ్రీనివాస్, చేవెళ్ల ముదిరాజ్ యువజన అధ్యక్షులు, మాదారం గోపాల్, ఊరడి రాంప్రసాద్, కావలి శ్రీనివాస్, బట్టిగారి గణేష్, కృష్ణమోహన్, నరేష్, శివ కుమార్, కావలి నవీన్ కుమార్, భార్గవ్, రాజు, జనార్దన్ మరియు చేవెళ్ల నియోజక వర్గం నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా రహిత దేవరకొండగా అడుగులు..

- **యాక్షన్ ప్లాన్ నిర్వహించి గ్రామగ్రామాన సోదాలు**
- **దేవరకొండ ఎక్సైజ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్**



**దేవరకొండ, జనవరి 18 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రాన్ని గుడుంబా రహిత రాష్ట్రంగా, జిల్లాల వారీగా ప్రతి గ్రామంలో సంపూర్ణ గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దాలుగా సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేసిందని దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం జిల్లా ప్రోహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరిడెంట్ ఎన్ఫోర్స్మెంట్ నల్గొండ అధికారి. బి కిషన్ ఆదేశాల మేరకు వారి ఆధ్వర్యంలో డిండి మండలంలోని పలు గ్రామాలలో సోదాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. దేవరకొండ ఎక్సైజ్ శాఖ మరియు ఎన్ఫోర్స్మెంట్ నల్గొండ కలిసి డిండి మండలంలోని యద్ల గడ్డ తండా, ప్రతాప్ నగర్ తండాలలో పరిధిలో దాడులు నిర్వహించారని తెలిపారు. ఈ దాడుల్లో పట్టుబడిన నలుగురి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో ఇద్దరు అరెస్టు అయ్యారని తెలిపారు. ఇట్టి దాడుల్లో 10 లీటర్ల అక్రమ డిస్టిల్డ్ (ఐడీ) మద్యాన్ని 60 కిలోల నల్ల బెల్లం తో పాటు, 10 కిలోల పట్టిక, 900 లీటర్ల బెల్లం వాష్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు గుడుంబాను పూర్తిగానిర్మూలించడానికి యాక్షన్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులను నియమించి, గ్రామాల వారీగా సోదాలు నిర్వహిస్తామని అన్నారు. గుడుంబా, సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం పటిక అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే పోలీసు వారికి తెలియపరచాలని ఆయన ప్రజలను కోరారు.

## పోలేపల్లి రైతులతో కలెక్టర్ చర్చలు

- **ఇండస్ట్రియల్ పార్కు కోసం73.39 ఎకరాలు ఇవ్వడానికి రైతుల అంగీకారం**
- **ఎకరానికి 20 లక్షల పరిహారం**
- **ఇంటికో ఉద్యోగం ఇంటి స్థలం ఇందిరమ్మ ఇల్లు మంజూరు**
- **వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :** మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని దుద్యాల మండలం పోలేపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఫారమ్-సి నోటిఫికేషన్ 29 నవంబర్, 2024న 60 రోజుల పాటు అంటే 27-01-2025 వరకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగింది. ఈ రోజు మొత్తం 34 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో మొత్తం 73.39 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి , టిజిఐసి జోనల్ మేనేజర్ శైలజ, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి , ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్ పాల్గొన్నారు.

## ఇష్టంగా ఆడితే అన్నింటా విజయాలే..

- **బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**
- **రాష్ట్రస్థాయి చెస్ విజేతకు సన్మానం**



**వనపర్తి, జనవరి 18 (జనంసాక్షి) :** క్రీడాకారులు తమకు నచ్చిన ఈవెంట్లలో నైపుణ్యాలను పెంచుకోవాలని, ఇష్టంగా ఆడితే అన్ని రంగాల్లో విజయాలు చేకూరుతాయని వాకిటి శ్రీధర్ ఉద్బోధించారు. రాష్ట్రస్థాయి చెస్ విజేతను శ్రీధర్‌తో పాటు కౌన్సిలర్ భార్గవి ప్రేమ్ నాథ్ రెడ్డి సన్మానించారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లాలో తెలంగాణ ఓపెన్ చెస్ చాంపియన్షిప్ అండర్- 11 స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన డాక్టర్ రవిచంద్ర, శిరీషల కుమారుడు రవీష్ చంద్ర జూనియర్ చెస్- 11 సంవత్సరాల లోపు జరిగిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలో ప్రథమ బహుమతి పొందాడు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర తాతయ్య విశ్వమోహనా చారి, సత్యనారాయణ చారి, సత్యనారాయణ గౌడ్, మాధవ రావు పల్లి శ్రీనివాసులు, ముజ్జు పాల్గొన్నారు.

# 21న మక్తల్‌కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- **డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించినున్న మంత్రి**
- **150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు సైతం ప్రారంభం**
- **కాన్పులు ప్రభుత్వాసుపత్రిలోనే నిర్వహించాలి**
- **ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి**



**మఖ్తల్, జనవరి 18 (జనంసాక్షి) :** నియోజకవర్గ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డయాలసిస్ సెంటర్ సమస్యకు రెండు రోజుల్లో ఫుల్ స్టాప్ పడనుంది. మక్తల్ పట్టణంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. దీంతోపాటు నూతనంగా చేపట్టనున్న 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను సైతం ప్రారంభిస్తారని అన్నారు. శనివారం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సంఖ్య ఎక్కువగా ఉన్నా డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాల్లో పనిచేస్తూ మక్తల్ నుంచి జీతం తీసుకోవడం సరికాదని సూచించారు. సిబ్బంది మక్తల్ లోనే విధులు నిర్వహించాలని తేల్చి చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాన్పులు ప్రభుత్వాసుపత్రిలోనే చేపట్టాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు ఎట్టి పరిస్థితుల్లోనూ రిఫర్ చేయరాదని సూచించారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం ఎందుకు తగ్గిందని నిలదీశారు. సిబ్బంది పెరిగినా కాన్పులు తగ్గడం సరికాదని, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు. మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి సౌకర్యాలు అన్నీ సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ఎలాంటి అవసరం వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. మక్తల్ ఆస్పత్రి అభివృద్ధి కోసం తాను నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో ఉన్నానని తెలియజేశారు. అనంతరం అధికారులతో కలిసి 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, సూపరిండెంట్ మల్లికార్జున్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు, నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, ఏ రవికుమార్, లక్ష్మణ్, నాగరాజు, కావలి రాజేందర్, ఓబులేష్, వెంకట రాములు, శంషుద్దీన్, శాలం, వైద్య సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను ఎంచుకోవాలి

**విమల్ సీడ్స్ వారి మిర్చి ప్రదర్శన క్షేత్రంలో నాగుర్ల**

**చిట్యాల జనవరి 18 (జనంసాక్షి)**



రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. విమల్ సీడ్స్ వారి అది త్రీ 2277 అనే నూతన మిర్చి వంగడాన్ని మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన గుర్రం మహేందర్ తన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్నారు. కాగా మిర్చి పంట అధిక పూత,అధిక ఖాతా కాయడంతో ఆ వ్యవసాయ క్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అను కూలంగా మిర్చి వంగడాలను ఎంచుకోవాలని, కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి అధిత్రి 2277 అనే వంగడం పరకాలలోని పరమేశ్వర ఆగ్రోస్ ఏజెన్సీ ద్వారా విక్రయించి రైతు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని అన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో చెట్లకు అధిక మిరపకాయలు పడ్డాయని అధిక దిగుబడి సాధించవచ్చ ని,రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మిర్చి పంట, ఇతర పంటలు వేసేటువంటి రైతులు కూడా నూతన సాంకేతికతతో వచ్చేటువంటి వంగడాల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి బాగా దిగుబడి వచ్చే విధంగా ఉన్నట్లయితేనే అటువంటి నూతన రకాలను కొనుగోలు చేసి వేసుకోవాలని అన్నారు. చుట్టుప్రక్కల నుండి వచ్చినటు వంటి సుమారు 400 మంది రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మరియు పరమేశ్వర ఆగ్రో సీజన్సీస్ దేవ సతీష్, డిస్ట్రిబ్యూటర్ దేవ సందీప్, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్ తో పాటు పాల్గొన్నారు.

# కాకతీయులు నిర్మించిన కాంబోజ చెరువుపై నిర్లక్ష్యం

**ములుగు ప్రతినిధి, జనవరి 18(జనంసాక్షి).**



కాకతీయ రాజులు నిర్మించి కాంభోజ చెరువును అధికారులు గాలికి వదిలేశారనె ఆరోపనలు వస్తున్నాయి. ములుగు జిల్లాలోని మండల కేంద్రమైన తాడ్వాయి కి కూతవేటు దూరంలొ ఉంది. రెండుగుట్టలను అను సంధానం చేసి కట్టను నిర్మించారు. చెరువుకు గల తూము, మత్తడి పాడైనీరంతా వృథాగపోతుందని రైతులు అంటున్నారు. కాలువలు మరమ్మత్తులు చేయక గాలికి వదిలివేశారు. వాగునీరంతా చెరువులోకి వచ్చినిండుతుంది. ఆనీరంతా పంటపోలాలకు పోవలసి ఉంది. కాని తూముద్వార వృథాగ పోవడంతొ పొలాలకు పోవడంలేదు. పదేండ్ల కాలంగా పంటలు పండక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోనె పెద్దచెరువుల్లో రెండవది, 800 ఎకరాలు సాగుభూములు ఉన్నాయి. చెరువునీరు దివంగత నేత అప్పటి సిఎం వైఎస్ హయాంలొ ఈచెరువు అభివృద్ధికి రూ 90 లక్షలను మంజూరీ చేయగ పనులు చేసిన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు అసంపూర్తిగా చేసిచేతులు దులిపెను, అధికారులు కూడ పర్సంటేజిలు తీసుకుని పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. సాగునీరు అందక చాలా భూములు బీల్లుగా ఉంటున్నాయి కొద్దిపాటిగా మాత్రమె సాగవుతున్నాయి. మిర్చి, పత్తి, కూరగాయలు ఇంటివరకు ఉపయేగ పడేవిదంగా ఉన్నాయి. కాకతీయులు రైతుల జీవనాథారం కోసం నిర్మించిన ఈ కాంబోజ చెరువును మరమ్మత్తులు చేయక గాలికి వదిలి వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

**సాగునీరు లేక భూములు బీల్లు**
**పంటలు ఎండిపోయి రైతులు ఆందోళన**
**చెరువును గాలికి వదిలేసిన అధికారులు**

మండల కేంద్రం కూతవేటులొ ఉన్నందున ఎంపిడీఓ గాని, మండల స్పెషల్ ఆపీసర్ గాని, తహశీల్దార్ గాని చెరువును సందర్శించిన దాకలాలు లేవంటున్నారు. పంటలు పండక పోవడంతొ నర్సింగాపురం లోని ఎన్నో కుటుంబాలు ఎన్నోఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు పనులులేక ఆకలితో అలమటిస్తూ పనులకోసం వేరే గ్రామాలకు వలసలు పోతున్నారు. పాడిపంటలు లేక గ్రామం అబివృద్ది కుంటుపడిందని గ్రామస్తులు బాధపడుతున్నారు. ప్రజాప్రతి నిధులు గాని అధికారులు ఇటువైపున కన్నెత్తి చూడటం లేదంటున్నారు. జిల్లా కలెక్టర్ గాని, మంత్రిసీతక్క దృష్టి పెట్టినట్లయితే చెరువు బాగుపడుతుందని రైతులు అంటున్నారు.

# హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

**చిగురుమామిడి మండలంలో అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం శంకుస్థాపన**

**చిగురుమామిడి, జనవరి 18(జనం సాక్షి)**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో 8.48 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. నవాబ్ పేట గ్రామంలో 20 లక్షల రూపాయలతో అంగన్ వాడీ భవన, సీసీ రోడ్ల నిర్మాణాలకు, కొండాపూర్ గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి, సుందరగిరి గ్రామంలో సుందరగిరి నుండి వయా బంజేరుపల్లి మీదుగా చిగురుమామిడి ఎక్స్ రోడ్డు వరకు 2.22 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 35 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు, చిగురు మామిడి మండల కేంద్రంలో చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు 2.97 కోట్ల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణానికి, 45 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణాలకు, చిగురుమామిడి బైపాస్ రోడ్డు నుండి రేకొండ వరకు 1.97 కోట్లతో బీటి రోడ్డు నిర్మాణానికి, రామంచ గ్రామంలో 12 లక్షల రూపాయలతో అంగన్ వాడి భవన నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రం నుండి గ్రామాలకు రోడ్ల అభివృద్ధి, గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. మహిళలు న్యాక్ , సెట్వీన్ ద్వారా శిక్షణ పొందిన ఆర్థిక వృద్ధి సాధించాలని, నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద భూమిలేని ఉపాధి హామీ కూలీలకు 12 వేల రూపాయలు, కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, గీకురు రవీందర్, వంగా కనకయ్య, పోలు స్వప్న, నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో కొంత ఉపశమనం షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనం సాక్షి)**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కోటి 60 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 26 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అనారోగ్యం తో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయ న్నారు .పేదలకు సహాయంగా అండగా, నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామ న్నారన్నారు.ఎల్ఓసి సరైన సమయంలో అందక ఎంతోమంది సరైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారన్నారు.సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి 10 లక్షల వరకు నిమ్స్ ఆస్పత్రి లో ఉచిత వైద్యం అందిస్తామన్నారు. జనవరి 26 తర్వాత ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామ న్నారు. రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా త్వరలో అందిస్తున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి నిర్వాసితుల ప్లాట్స్‌లో.. సౌకర్యాలు కల్పించాలని జీఎంకు వినతి

**మంథని, (జనంసాక్షి)**




సింగరేణి నిర్వాసిత వెంకట్రావు పల్లె, పోచంపల్లి గ్రామాలకు చెందిన ప్రజలకు పెంచికల్ పేట్ లో కేటాయించిన స్థలం గల ప్లాట్లలో సౌకర్యాలు కల్పించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ.. శనివారం పెంచికల్ పేట్ లోని కమ్యూనిటీ హాల్ లో సింగరేణి ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించేందుకు హాజరైన ఆర్జీ -2 జీ. ఎం బండి వెంకటయ్యకు నిర్వాసితుల పక్షాన పల్లె నారాయణ వినతి పత్రం అందజేశారు. సింగరేణి యాజమాన్యం అప్పట్లో పెంచికల్ పేట్ లో పునరావాస కల్పన కోసం గత 20 ఎళ్ల క్రితం స్థలం కేటాయించిన పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇంకా చాలా మంది గృహాలు నిర్మించుకోలేక పోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్లాట్ల స్థలంలో సీ. సీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, విద్యుత్ లైన్ తదితర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పెంచికల్ పేట్ లో గల వాగుల్లో నీటి నిల్వ ఉండేలా చెక్ డ్యామ్ లా నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

## ఎంపీడీవోపై విచారణ చేసిన డిప్యూటీ సీఈఓ



**గంభీరావుపేట, జనవరి 18 (జనం సాక్షి):**

గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో పై విచారణ జరిగినది .విచారణ అధికారిగా డిప్యూటీ సీఈఓ రాజన్న సిరిసిల్ల జిల్లా వచ్చారు. ఫిర్యాదు ధారైన మండల చంద్ర మౌళి, ఎంపీడీవో ముందు పిఓపిఆర్డి పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ కార్మికులు, ట్రాక్టరు, డ్రైవర్లు టాటా ఏస్ డ్రైవర్లతో స్టేట్మెంట్ రికార్డు చేసుకుని ఎంపీడీవో తో స్టేట్మెంట్ తీసుకోవడం జరిగింది. ఫిర్యాదు ద్వారా అయినా నాతో అన్ని విషయాల పైన సమగ్రంగా విచారణ జరిపారని వివరాలు తెలుసుకోవడం జరిగిందని ఎంపీడీవోని బదిలీ చేయాలని చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. తప్పులు జరిగినటువంటి అంశాల పైన చర్యలు తీసుకుంటూ రికవరీ చేయాలని ప్రభుత్వానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజల ప్రభుత్వ పథకాలని అన్నింటిని ప్రజలకు అందే విధంగా ప్రభుత్వ మండల అధికారులు, విధులను నిర్వహించాలని సమయపాలన, తప్పకుండా పాటించాలని ఓపికతో ప్రజా సమస్యలను వింటూ అవగాహన చేసుకుని ప్రజలకు న్యాయం చేసే విధంగా మండల అధికారులు అందరూ ఉండాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత మంగళ చంద్రమౌళి విచారణలో తెలియపరిచారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్..!



**మంథని, (జనంసాక్షి) :**

**పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్**
**బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ**

అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన ఉడుత శివ మంథని పట్టణంలోని 13 వ వార్డు లో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఉడుత శివ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అండతోనే అక్రమ రవాణా

**ఇసుక, మట్టి అక్రమ తరలింపుపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే**

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 18 జనంసాక్షి.**



మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ రావు నేతృత్వంలో ఇసుక , మట్టి అక్రమ తరలింపు పై మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది లో ఇసుక అక్రమ రవాణా చేశారని,మాజీ ఎమ్మెల్యే గోదావరి నదిలో దిగి పరిశీలించారు. అనంతరం అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ.. ఇసుక అక్రమంగా పెద్ద మొత్తంలో తరలించారని ఎదుర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నది నుండి పెద్ద మొత్తంలో అక్రమంగాఇసుకను తరలించారని ఆరోపించారు. గోదావరి నదిలో స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అండతోనే ఇసుక, మట్టిని అక్రమంగా వందలాది లారీలలో ఇసుక, మట్టిని తరలించి డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఈ వైనాన్ని అధికార యంత్రాంగం మాత్రం చూసి ,చూడ నట్టుగా వ్యవహరిస్తున్నారని అధికారులపై మాజీ ఎమ్మెల్యే మండి పడ్డారు,ఇలా గోదావరిలో ఇసుక,మట్టి తీయడం వలన వర్షాకాలంలో గోదావరిలో నీరు చేరిన



అనంతరం మడుగులా ఏర్పడి స్నానానికి వచ్చిన ప్రజలకు ప్రాణహాని జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంచిర్యాల గోదావరిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మంచిర్యాలలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అధికారులు స్పందించకపోతే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది..

## సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో సహకారం



**సింగపూర్ లో సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ**

**మంథని, (జనంసాక్షి) :**

తెలంగాణలో విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం సింగపూర్ సెమీకండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. బ్రియాన్ టాన్, టాన్ యూ కాంగ్, సి ఎస్ చువాతో సహా తెలంగాణ సెమీకండక్టర్ సెక్టార్‌లో అవకాశాల గురించి పరిశ్రమ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగపూర్ ప్రతినిధులతో అద్భుతమైన పరస్పర చర్య జరిగిందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో సహకారం, పెట్టుబడి కోసం మేము విస్తారమైన సామర్థ్యాన్ని అన్వేషిస్తున్నామన్నారు. తెలంగాణలో విశిష్టమైన ఆఫర్‌లను పంచుకుంటూ, ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఎదగడానికి సింగపూర్ చేసిన అద్భుతమైన ప్రయాణం నుండి మేము విలువైన అంతర్దృష్టులను పొందామన్నారు. తెలంగాణ సెమీకండక్టర్ పరిశ్రమలో బలమైన భాగస్వామ్యాలు, వృద్ధిని పెంపొందించడానికి తమ ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 జనవరి 2025

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

• ఐఎఫ్టీయూ జాతీయ అధ్యక్షుడు అరెళ్ళి కృష్ణ



**గోదావరిఖని, జనవరి 18 (జనంసాక్షి) :** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గోదావరి ఖని స్నేహ సాహితీ గ్రంథాలయంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐ ఎఫ్ టీ యూ జాతీయ అధ్యక్షుడు అరెళ్ళి కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ మూలంగా కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు ను, సమ్మె చేసే హక్కు ను కోల్పోతున్నారని పేర్కొన్నారు. దేశ భక్తి ముసుగులో గద్దె ఎక్కిన మోడీ ప్రభుత్వం దేశీయ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తు కార్మికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుందన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయకుండా చోద్యం చూస్తోందని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక మోడీ ప్రభుత్వం కు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాడాలని వారు పిలుపు ఇచ్చారు. సదస్సు కు ముందు గోదావరి ఖని పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. స్వతంత్ర చౌక్ నుంచి లక్ష్మీ నగర్ ప్రధాన వీధుల నుంచి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వరదయ్య, మదార్, సహాయ కార్యదర్శి రాంసింగ్, కోశాధికారి లచ్చన్న, రాష్ట్ర నాయకులు అల్తాప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్‌టీఆర్‌దే..

• మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, జనవరి 18 (జనంసాక్షి) :** ఆనాడు పటేల్ పట్వారీ దొర బాంచెన్ అనే పరిస్థితుల నుంచి బీసీలకు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీ రామారావు వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మంది మహనీయులు త్యాగాలు చేశారని, అలాంటి మహనీయుల విగ్రహాల వెనుక దాగి ఉన్న చరిత్రను తెలియజేయాలనే ఆలోచనతో మంథనిలో విగ్రహాలు ఆవిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ఆనాడు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు నేలవంక కింద చూసి నడిచే వారని కనీసం పెద్దవాళ్లను తల ఎత్తి చూసేవారు కాదన్నారు. అలాంటి పరిస్థితులను మార్చిన చరిత్ర ఎన్‌టీఆర్‌దేనని అన్నారు. ఈనాడు బీసీలు రాజకీయంగా ఇంత ఎత్తు ఎదిగారంటే అందుకు ఎన్‌టీ రామారావు కారణమన్నారు. ఎన్‌టీఆర్ రాకముందు కాంగ్రెస పార్టీ తమ చెక్కు చేతల్లో ఉండే వాళ్లను మాత్రమే రాజకీయంగా వాడుకునే వారని, ఎస్సీల్లో రిజర్వేషన్‌లు ఉన్నా స్వతంత్ర ఆలోచన శక్తి ఉండేది కాదన్నారు. ఈ క్రమంలో ఎన్‌టీఆర్ ఎస్సీలను ముందుకు తీసుకువచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే మనం ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. బీసీలు ఎస్సీలు ఎస్టీ మైనార్టీలు ఇప్పటికైనా కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.

## నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని వినియోగించుకోవాలి

• పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



**గోదావరిఖని, జనవరి 18 (జనంసాక్షి) :** ప్రజలకు అవగాహన కల్పించి నేరాల నియంత్రణ కోసం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉందన్నారు. చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటివరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నామని, అనునిత్యం మన జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉంటుందన్నారు. సైరన్ అలారాలు మీ ఇంటిలోనికి ఎవరైనా చొరబడటానికి ప్రయత్నించినట్లయితే వారి ప్రయత్నంను ఆపే ఒక సమర్థవంతమైన నిరోధకమన్నారు. అట్టి అలారం శబ్దం రావడం వలన చుట్టూ ప్రక్కల వారిని కూడా అలర్ట్ చేస్తుందన్నారు. తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించుకుంటాడన్నారు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలన్నారు. ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా పరికరాల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ధర విషయానికొస్తే కంపెనీ బట్టి రూ. 300 నుంచి రూ. 500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్, పాల్గొన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులు గైర్హాజరు

• ఇద్దరికీ మెమోలు జారీచేసిన డీఈఓ



**నాగర్‌కర్నూల్, జనవరి 18 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని ఎండబెట్ల ప్రాథమికున్నత పాఠశాలకు అనధికారికంగా గైర్హాజరైన ఇద్దరి ఉపాధ్యాయులకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ మెమోలు జారీ చేశారు. శనివారం సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం పునః ప్రారంభమైన తొలిరోజు నాగర్ కర్నూల్ మండలంలోని ఎండబెట్ల ప్రాథమికోన్నత పాఠశాలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా పాఠశాల విధులకు అనధికారికంగా గైర్హాజరైన ఇద్దరూ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారికి సమాచారం లేకుండా ఉపాధ్యాయులు పాఠశాలలో సెలవు పెట్టకుండా గైర్హాజరు అయినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డికి ఫోన్ ద్వారా ఆదేశించారు. సంబంధిత ఉపాధ్యాయులు ఇద్దరు సోమవారం డీఈఓ కార్యాలయానికి వచ్చి లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలల విధులకు ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెట్టకుండా అనధికారికంగా గైరాహాజరయితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం తాడూరు కేజీబీవీ ని డీఈవో ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు తొలిరోజు విద్యార్థులు కేవలం 11 మంది హాజరవ్వడం డీఈఓ అసంతృప్తిని వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని డిఇఓ రమేష్ కుమార్ తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు.

# మహిళలు క్యాబ్ డ్రైవర్లుగా రాణించాలి

• రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తూ డ్రైవింగ్ నేర్చుకోవాలి

• శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ తో ప్రభుత్వ పథకాలు

• జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి) :** మహిళలు క్యాబ్ డ్రైవర్లుగా రాణించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన మహిళలకు 30 రోజులపాటు కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. మహిళలు 30 రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకొని పురుషులకు తామేమి తక్కువ కాదని నిరూపించారని జిల్లా కలెక్టర్ అన్నారు. సాధారణంగా డ్రైవింగ్ వృత్తిలో పురుషులే ఎక్కువగా ఉంటారని కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ఈ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళలు కార్ డ్రైవింగ్ తో మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాదులోని హైటెక్ సిటీ ప్రాంతానికి చేరువలో ఉండడంతో ప్రతిరోజు ఎంతో మంది మహిళా ఉద్యోగులు హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తుంటారని అలాంటి వారికి మహిళా క్యాబ్ డ్రైవర్లు అందుబాటులోకి వేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. మహిళలు శిక్షణ పొందడంతో సరిపెట్టుకోకుండా లెర్నింగ్ లైసెన్స్‌తో పాటు శాశ్వత లైసెన్స్ కూడా తీసుకొవలని సూచించారు. ఇంకా శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. మహిళలు శాశ్వత లైసెన్స్ పొందితే ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. డ్రైవింగ్ వృత్తిలో నైపుణ్యం సాధించుకొని శాశ్వత లైసెన్సు పొంది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు సేఫ్టీ డ్రైవింగ్ చేస్తూ తమ కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మహిళలకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 30 రోజులు శిక్షణ ముగించుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. శిక్షణలో మహిళలు పొందిన డ్రైవింగ్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి పాత డిఆర్డిఏ కార్యాలయం నుండి తన క్యాంపు కార్యాలయం వరకు స్వయం ఉపాధి పథకం కింద శిక్షణ పొందిన మహిళ డ్రైవర్ కారు నడుపుతుండగా అందులో కూర్చొని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. డి ఆర్ డి ఏ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా జిల్లాలోని మహిళలకు మగ్గం వర్క్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వారికి స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఏం జయశ్రీ, శిక్షణ కో ఆర్డినేటర్ కె శివశంకర్,ట్రైనర్ రామమూర్తి, నర్సింలు,రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సామాగ్రి పంపిణీ



**మంథని, జనవరి 18 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర నరేందర్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు వారిది నిరుపేద కుటుంబం వారి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి భార్య లత కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వీరి కుటుంబ పరిస్థితిని లయన్స్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్,మాజి జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి ఇట్టి విషయాన్ని ఓసిపి లో పనిచేస్తున్న ఎంపటి శశి కుమార్ కు క్లబ్ మెంబర్ మేకల మారుతి ద్వారా వివరించగా వారు వారి మిత్రబృందంతో చర్చించి నిరుపేద కుటుంబానికి ఇలాగైనా సహాయం చేయాలని అందరు ఒక బృందంగా ఏర్పాటు చేసి ఏడు వేల విలువ గల నిత్యవసర వస్తువులను, నడెం చందన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 2000 పిల్లల దుస్తులు కోసం ఆర్థిక సహాయం ఒసీపీ టు, రిలే ఎ కార్మికులు ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. విషయం చెప్పగానే స్పందించిన ఓసిపి టు రిలే ఏ కార్మికులకు లయన్స్ క్లబ్ తరుపున మా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీరు చేసిన ఈ సహాయం ఆ కుటుంబానికి ఎంతో ఆసరా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య , బిరం సంజీవ్,మద్రి సంతోష్,పిడుగు సురేష్, దోమ రమేష్ , ఇందురి భాస్కర్ రావు, అనవెన శ్రీనివాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



**బోయిన్‌పల్లి, జనవరి 18 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం దుంద్ర పల్లి గ్రామానికి చెందిన వట్టెంల నాయి బ్రాహ్మణ సహకార సంఘం అధ్యక్షుడు సావనపల్లి ప్రభాకర్ తండ్రి సావనపల్లి గంగారం అనారోగ్యంతో మృతి చెందాడు వారి కుటుంబాన్ని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి బాబు, ఎదురు గట్ల వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ సంపేట గంగరాజు, వట్టెంల నాయి బ్రాహ్మణ సహకార సంఘం సభ్యులు,సావనపల్లి రవి, చంద్రయ్య అవదుర్తి రవి, సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ముచ్చ రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తాం

• శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు



**మంథని, జనవరి 18 (జనంసాక్షి) :** శ్రీపాద ట్రస్టు ద్వారా మంథని నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శీను బాబు అన్నారు. శనివారం శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు శ్రీను బాబు అందజేశారు. శనివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థకు చెందిన రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభావతి గౌరవ శ్రీ శ్రీపాద రావుస్మారకార్థం నిర్వహించారు. మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరై టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించగ టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న అల్ రహీం టీం 12 ఓవర్లలో 96 పరుగులు చేయగా తదుపరి బాటింగ్ చేసిన బోయిన్ పేట్ శివ టీమ్ 46 పరుగుల వద్ద ఓవర్లు ముగిసే సరికి 50 పరుగుల తేడాతో ఓడిపోయింది విజేతలు గా నిలిచిన అల్ రహీం టీమ్ బహుమతులు దుద్దిల్ల శ్రీను బాబు మొదటి బహుమతి 30,016 రూపాయలు, రెండోవ బహుమతి 15,016 క్రీడాకారుల బహుమతి ప్రదానం చేసారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ కన్నవారికి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని శ్రీను బాబు అన్నారు. క్రీడల్లో గెలపోటములు సహజమని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే కర్తవ్యం అని అన్నారు.

# కేటీఆర్ అబద్దాలు చెప్పడం మానుకోవాలి

• ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి) :** కేటీఆర్ అబద్దాలు చెప్పడం మానుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన ఆరు గ్యారెంటీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. కేటిఆర్ అబద్ధం చెప్పడం మానుకోవాలని.ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం అని అన్నారు.ప్రతి రైతుకు రైతు భరోసా గా ఎకరాకు ఏటా 12 వేల రూపాయలు అందిస్తాం అని అన్నారు..వచ్చే జనవరి 26 నాటికి రైతులందరి ఖాతాలో మొదటి విడతగా ఎకరాకు 6000 రైతు భరోసా వేస్తాం.ఏడాది కాలంలోనే 54 వేల కోట్ల నిధులను వ్యవసాయ రంగానికి అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది అని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది అన్నారు.ఎకరాకు 15000 రైతు భరోసా ఇచ్చేవాళ్లం మీరు చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు నెలకు కోట్లు వడ్డీ కట్టలేక ప్రభుత్వం తల్లడిల్లి పోవాల్సి వస్తుంది.జనవరి 26 నుండి అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం.ప్రతి ఏటా నాలుగు లక్షల 50వేల మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తున్నాం.మీరు చేసేది రైతుల కోసం కాదు అని అన్నారు. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటూ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న దొంగదీక్షలు మానుకోవాలి.గత 10 ఏళ్లలో నిరుద్యోగులను వీధిన పడేసి టీఎస్పిఎస్సి ని మీరు అస్తవ్యస్తం చేస్తే, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సిఎం రేవంత్ రెడ్డి 55 వేల పోస్టులను భర్తీ చేశారు.200 యూనిట్ల వరకు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు ఇస్తే, మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, ఉచిత బస్సును ఇస్తే మీరు ఓర్వలేక పోతున్నారు.గతంలో ఎప్పుడు లేని విధంగా విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం జరిగింది.ధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం.ఈ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి , తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కాల్వ సుజాత, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , టిపిసిసి మీడియా, కమ్యూనికేషన్స్ చైర్మన్ సమ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.




# పోష్ యాక్ట్-23పై అవగాహన కల్పించాలి

• అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు

• జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

• మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

• న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి) :** జిల్లాలో పని చేసే మహిళలపై ఎలాంటి లైంగిక వేధింపులకు గురైన వారు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టంపై జిల్లా సమైక్య మహిళలకు, మండల సమైక్య మహిళలకు, ఎన్జీవోలకు, మహిళా ఉద్యోగులకు, మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు.పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంఘటిత, అసంఘటిత రంగాలలో పని చేస్తున్న ఉన్న చోట మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించడానికి మహిళలు ధైర్యంగా వారి పనులు వారు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ప్రతి శాఖ అధికారి హెూటల్స్, షాపింగ్ మాల్స్, ప్రైవేట్ హాస్పిటల్స్ లలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.10 మంది కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థలలో చెందినవారు ఎలాంటి వేధింపులు జరిగిన జిల్లా స్థాయిలో ఉన్న స్థానిక ఫిర్యాదుల కమిటీలో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి మాట్లాడుతూ మహిళ ఉద్యోగి ఇష్టానికి వ్యతిరేకంగా ఉండే ఎటువంటి చర్య అయిన పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల కిందికి వస్తుందని తెలిపారు.మహిళలు తమ ఫిర్యాదులను అంతర్గత ఫిర్యాదుల కమిటీకి అందజేయాలని తెలిపారు.



వేధింపులకు గురైన మహిళల దరఖాస్తులను 90 రోజులలో ఐసి కమిటీ మెంబర్లు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్మన్ శిరీష, సభ్యులు లత ,అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య నాయుడు , జండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్విని, క్రాంతి, సఖి సిబ్బంది,ఎన్జీవోలు, డిఎల్ఎస్ఎ సభ్యులు పాల్గొన్నారు.




# బడ్జెట్‌లో ట్యాక్స్‌పేయర్లకు ఊరట..?

**స్టాండర్డ్ డిడక్షన్ పెంపు, పన్ను రేట్ల తగ్గింపును పరిశీలిస్తున్న కేంద్రం!**

2025 వార్షిక బడ్జెట్‌కు సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి హోదాలో నిర్మలా సీతారామన్ పద్దు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. అయితే ఎప్పటిలానే ఈసారి కూడా పన్ను చెల్లింపుదారులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. రెండు, మూడు కీలక అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పూర్తి వివరాలు చూద్దాం. కేంద్ర వార్షిక బడ్జెట్- 2025కు సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి ఒకటో తేదీనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి బడ్జెట్‌ను పార్లమెంట్ దిగువ సభలో (లోక్‌సభ) ప్రవేశపెడతారు. ఇప్పుడు బడ్జెట్‌కు తేదీ దగ్గరపడుతున్న కొద్దీ సామాన్యుల్లో అంచనాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా వేతన జీవులు (శాలరీడ్ పర్సన్స్) ఎప్పటిలాగే ఇప్పుడు కూడా గంపెడాశలు పెట్టుకున్నారు. గత కొన్ని బడ్జెట్ల సందర్భంగా ట్యాక్స్ పేయర్లకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలోనే ట్యాక్స్ శ్లాబుల్ని సరళీకరించండ సహా స్టాండర్డ్ డిడక్షన్ పెంచడం వంటివి చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు 2025 బడ్జెట్ వేళ కూడా వారికి ఊరటనిచ్చే దిశగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.ముఖ్యంగా వేతన జీవులకు తీపికబురు చెప్పడం ద్వారా వినియోగాన్ని పెంచి తద్వారా ఆర్థిక వృద్ధికి ఊతం అందించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్రం ట్యాక్స్ రేట్లకు సంబంధించి రెండు, మూడు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని.. దేశ ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించాలంటే.. వస్తు, సేవలకు డిమాండ్ పెంచడం కీలకం. ఈ క్రమంలోనే ట్యాక్స్‌పేయర్లకు ఊరట ఇస్తే.. కొనుగోలు శక్తి పెరిగి వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తుందంట. ఈ క్రమంలోనే ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ వసూళ్లు కూడా పెరిగి ఖజానాకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుందని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వినియోగం పెంచి.. వృద్ధికి బాటల పరిచే దిశగా కేంద్రం.. బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపుల్ని పెంచాలని పలు కన్సల్టింగ్ సంస్థలు కూడా అభిప్రాయపడుతున్నాయి. వేతన జీవులకు ఊరట ఎలా కలిగించాలన్న దానిపై వివిధ అంశాల్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. దీంట్లో ఒకటి కొత్త పన్ను విధానాన్ని ట్యాక్స్ పేయర్లకు మరింత ఆకర్షణీయంగా మార్చడం. కిందటిసారి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ. 50 వేల నుంచి రూ. 75 వేలకు పెంచగా.. ఈసారి కూడా మరింత పెంచొచ్చని తెలుస్తోంది.కొత్త పన్ను విధానంలో ప్రస్తుత ట్యాక్స్ శ్లాబుల్ని మరోసారి సవరించడం రెండో ఆప్షన్‌గా ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం కొత్త పన్ను విధానంలో రూ. 12-15 లక్షల వార్షికాదాయంపై 20 శాతం ట్యాక్స్ పడుతోంది. దీనిని రూ. 12-18 లక్షలకు లేదా రూ. 12-20 లక్షలకు పెంచొచ్చని తెలుస్తోంది. రూ. 15 లక్షల పైబడిన ఆదాయంపై 30 శాతం ట్యాక్స్ వర్తిస్తుం డగా.. దీనిని రూ. 18 లక్షలు లేదా రూ. 20 లక్షలపైన సంపాదిస్తున్న వారికి వర్తింపజే యాలని కేంద్రం భావిస్తున్నట్లుగా సదరు వర్గాలు అంటున్నాయి. మరి కేంద్రం చివర కు బడ్జెట్‌లో ఏం నిర్ణయం తీసుకుం టుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అప్పుడు గ్రాముకు రూ. 3443..
# లక్షకు ఎంతొచ్చిందంటే?



దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో.. అదే విధంగా పెట్టుబడులపై మంచి రిటర్న్ అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2015లో తీసుకొచ్చిన స్కీమ్ సావరిన్ గోల్డ్ బాండ్స్. ఇక్కడ బంగారంపై ఇన్వెస్ట్ చేయొచ్చు. వీటిల్లో 8 సంవత్స రాలు కాల పరిమితి ఉంటుంది. కనీసం గ్రాము నుంచి కొనుగోలు చేయొచ్చు. ఐదేళ్ల తర్వాత ముందస్తు ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. మనం పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో పథకాలు ఉన్నాయి. స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో చాలా పథకాలు నిర్ణీత కాలానికి స్థిరమైన వడ్డీ రేట్లతో స్థిరంగా రిటర్న్ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో గ్యారెంటీ రిటర్న్ వచ్చే కేంద్ర ప్రభుత్వ పథకం మరో దాని గురించి తెలుసుకోవాలి. అదే సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ (సార్వభౌమ పసిడి బాండ్ల పథకం). దేశీయంగా ఈ పథకం ఎంతో ఆదరణ చూరగొంది. దేశంలో బంగారం భౌతిక కొనుగోళ్లు తగ్గించే ఉద్దేశంతో.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్‌లో ఈ స్కీమ్ తీసుకొచ్చింది. ఇక్కడ ముందుగా బంగారం ధరను (ఇష్యూ ప్రైస్) నిర్ణయిస్తారు. సబ్‌స్క్రిప్షన్ తేదీల్ని ప్రకటిస్తారు. ఆ సమయంలో బాండ్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సబ్‌స్క్రిప్షన్‌కు ముందు 3 రోజుల బంగారం సగటు ధరను ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ నిర్ణయించిన ధరను ఆర్బీఐ ప్రకటిస్తుంది.కనీసం గ్రాము నుంచి గోల్డ్ బాండ్లు కొనొచ్చు. ఒక్కో బాండ్‌ను ఒక్కో యూనిట్‌గా పరిగణిస్తారు. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు గరిష్టంగా 4 కిలోల వరకు, ట్రస్టులు వంటివి గరిష్టంగా 20 కిలోల వరకు గోల్డ్ బాండ్లను కొనొచ్చు. వీటి కాలపరిమితి 8 సంవత్సరాలుగా ఉంది. ఐదేళ్ల తర్వాత కావాలంటే ముందే వైదొలగవచ్చు. అప్పటి ధరకు అనుగుణంగా మీకు నగదు చెల్లిస్తారు. దీనికి అదనంగా వడ్డీ కూడా ఉంటుంది. ప్రస్తుతం 2.50 శాతం వడ్డీ రేటు ఉంది. కేంద్ర ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోల్డ్ బాండ్స్ జారీ చేస్తుంటుంది.మెచ్యూరిటీ సమయంలో కూడా ఆ తేదీకి ముందటి 3 రోజుల సగటు ధర ఆధారంగానే నిర్ణయిస్తారు. ఐదేళ్ల తర్వాత కూడా ఉపసంహరించుకోవచ్చు. ఈ క్రమంలోనే తాజాగా 2019-2020 సిరీస్ - %××% కు సంబంధించి.. ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ ప్రైస్‌ను ఆర్బీఐ ప్రకటించింది. ఈ జనవరి 16తో ఐదేళ్లు ముగిసిందని ముందస్తు ఉపసంహరణకు అనుమతి ఉంటుందని చెప్పింది. జనవరి 13, 14, 15 లో సగటు ధర ఆధారంగా గ్రాముకు రూ. 7825 గా నిర్ణయించింది. ఇక అప్పటి ఇష్యూ ధర గ్రాముకు రూ. 3443 గా ఉండటం గమనార్హం.ఈ క్రమంలోనే సబ్‌స్క్రిప్షన్ సమయంలో రూ. లక్ష ఇన్వెస్ట్ చేసినట్లయితే రూ. 3443 ఇష్యూ ధర లెక్కన 29 గ్రాములు (యూనిట్లు) గోల్డ్ కొనుగోలు చేయొచ్చు. అదే ఇప్పుడు ఐదేళ్లకు ఇప్పటి గ్రాము ధర రూ. 7825 లెక్కన చూస్తే.. రూ. 2,27,272 కు పైనే వస్తుంది. అంటే లక్ష పెట్టుబడిపై మళ్లీ రూ. 1.27 లక్షలకుపైగా లాభం వచ్చింది. దీనికి అదనంగా 2.50 శాతం రేటు చొప్పున వడ్డీ కూడా వస్తుంది. గోల్డ్ బాండ్లను కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో జారీ చేయట్లేదు . వీటిని క్రమంగా తగ్గించుకుంటూ రాగా.. ఇప్పుడు మొత్తమే నిలిపివేస్తుందనే చర్చ నడుస్తోంది. వీటిని గుర్తింపు పొందిన బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా కొనొచ్చు. ఆన్‌లైన్‌లో అయితే గ్రాముపై రూ. 50 చొప్పున డిస్కౌంట్ పొందొచ్చు.

# 5 వేల మంది ఉద్యోగులు ఔట్..
# ఇలా జరిగిందేంటి?



ఐటీ ఇండస్ట్రీలో ఏం జరుగుతోంది? డిసెంబర్ త్రైమాసికంలో దిగ్గజ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. విప్రో, టెక్ మహీంద్రాలు క్యూ3 ఫలితాల సందర్భంగా ఉద్యోగుల సంఖ్యను వెల్లడించాయి. రెండు సంస్థల్లో కలిపి మొత్తంగా 5 వేల మంది ఉద్యోగులు తగ్గిపోవడం గమనార్హం. ఆ వివరాలు తెలుసుకుందాం. దేశీయ టెక్, ఐటీ ఇండస్ట్రీలో అసలు ఏం జరుగుతోంది? దిగ్గజ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. చడీచప్పుడు కాకుండా ఉద్యోగులను తొలగిస్తున్నాయా? అనే అనుమానాలు పెరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25కి సంబంధించి డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసిక ఫలితాలను ఐటీ కంపెనీలు ప్రకటిస్తున్నాయి. ఇప్పటి వరకు టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రాలు క్యూ3 ఫలితాలు ప్రకటించగా.. అందులో మూడు కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోవడం గమనార్హం.జనవరి 17వ తేదీ శుక్రవారం మార్కెట్లు ముగిసిన తర్వాత టెక్ దిగ్గజాలు విప్రో, టెక్ మహీంద్రా సంస్థలు తమ క్యూ3 ఫలితాలను ప్రకటించాయి. విప్రో నెట్ ప్రాఫిట్ 24 శాతం పెరిగి రూ.3,354 కోట్లుగా నమోదు చేసింది. అయితే ఇదే సమయంలో ఉద్యోగుల వలసల రేటు 15.3 శాతానికి పెరిగినట్లు కంపెనీ తెలిపింది. అంతకు ముందు ఏడాది అది 14.2 శాతంగా ఉందని బీఎస్ఈ ఫైలింగ్‌లో తెలిపింది. అంటే ఈసారి భారీగా పెరిగినట్లు అర్థమవుతోంది. రెండో త్రైమాసికంతో పోలిస్తే విప్రో ఉద్యోగుల సంఖ్య ఏకంగా 1157 మేర తగ్గిపోయింది. ప్రస్తుతం కంపెనీలో 2,32,732 మంది పని చేస్తున్నారు.

## బ్యాడ్ క్రెడిట్ స్కోరు ఉందని బాధ పడుతున్నారా?

**అయినా ఎమర్జెన్సీ లోన్ పొందొచ్చు తెలుసా.. ఇలా చేస్తేనే!**




బ్యాంకుల్లో లోన్లు పొందాలంటే సిబిల్ స్కోరు అన్న విషయం తెలిసిందే. ముందుగా మెరుగైన సిబిల్ స్కోరు ఉంటేనే లోన్ పొందే యోగ్యత పెరుగుతుంది. ఇక్కడ తక్కువ వడ్డీ రేట్లకే రుణం పొందే అవకాశం ఉంటుందని చెప్పొచ్చు. అయితే.. తక్కువ సిబిల్ స్కోరుతోనూ ఎమర్జెన్సీ లోన్స్ పొందొచ్చని తెలుసా.. ఎలాగో మనం ఇప్పుడు తెలుసుకుందాం. మనకు ఎప్పుడు పెద్ద మొత్తంలో డబ్బు అవసరం పడుతుందో ముందుగానే ఊహించడం కాస్త కష్టం. అనారోగ్య పరిస్థితుల్లో ఆస్పత్రిలో చేరాల్సి వస్తే.. అక్కడ వైద్య ఖర్చుల కోసం కావొచ్చు లేదా అత్యవసరంగా ఇంట్లో ఏదైనా వేడుక జరపాల్సివచ్చినప్పుడు..

ఇంకా పెళ్లి, వెకేషన్లు వంటి సమయాల్లో ఎక్కువ మొత్తంలో డబ్బు కావాల్సి వస్తుంది. అప్పుడు చేతిలో డబ్బు లేకపోతే.. ఫ్రెండ్స్, బంధువుల్నే అడుగుతుంటాం. అక్కడ దొరక్కపోతే ఇక బ్యాంకులను ఆశ్రయిస్తుంటాయి. అయితే బ్యాంకుల్లో రుణాలు పొందాలంటే క్రెడిట్ స్కోరు అనేది కీలకం. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడే లోన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంకా ఇలాంటి పరిస్థితుల్లో కాస్త తక్కువ వడ్డీ రేట్లకే లోన్లు పొందొచ్చు. బ్యాడ్ క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడు.. బ్యాంకులు లోన్ ఇచ్చేందుకు వెనుకడుగు వేయొచ్చు.సాధారణంగా క్రెడిట్ స్కోరు 300-900 గా ఉంటుంది.

# 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

**షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల**



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని , ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

# ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచార కేసు

**సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు**




**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీ కర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారిస్తోంది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారు చేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇదిలా ఉంటే.. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీగా భద్రతాసిబ్బందిని మోహరించారు.

# ఢిల్లీలోని అద్దెవారికి తాగునీరు, విద్యుత్ ఉచితం : కేజ్రీవాల్




న్యూఢిల్లీ:దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరో ఎన్నికల హామీ ప్రకటించారు. ఢిల్లీలో నివసించే అద్దెదారులకు విద్యుత్, తాగు నీరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'మేం ఢిల్లీ నివాసితులకు ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీరు అందించాం. అయితే అద్దెదారులకు ఈ ప్రయోజనాలు లభించకపోవడం దురదృష్టకరం. ఎన్నికల తర్వాత మా ప్రభుత్వం ఏర్పడితే, అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, తాగు నీరు అందించే వ్యవస్థను ప్రవేశపెడతాం' అని అన్నారు. కాగా, ఢిల్లీలో నివసిస్తున్న చాలా మంది అద్దెదారులు పూర్వాంచల్‌కు చెందినవారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. వారిలో చాలా మంది చాలా పేదవారని చెప్పారు. వారు ఎలాంటి సబ్సిడీలు పొందలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిని పరిష్కరించడానికి తాము ప్రయత్నిస్తామని కేజ్రీవాల్ తెలిపారు. మళ్ళీ అధికారంలోకి వస్తే ఢిల్లీలోని ఇంటి అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. అయితే ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావాలని ఆప్ ఆశిస్తున్నది.

# తిరుమలలో అపచారాలకు ఎవరిది బాధ్యత

**మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ ప్రశ్న**

**తిరుపతి:** తిరుమల విషయంలో గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి టిటిడికి అండగా ఉండగా జరుగుతున్నది ఏంటని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి విమర్శించారు. శనివారం కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో విజిలెన్స్ నిఘా పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. చంద్రబాబు పాలనలో మద్యం, మాంసం తిరుమలలో పట్టుబడుతున్నాయని ఆరోపించారు. శ్రీవారి ఆలయానికి సమీపంలో గుడ్డు బిర్యాని పట్టుబడింది అంటే టిటిడి వైఫల్యం మరోసారి బుట్టదాఖలైందని ధ్వజమెత్తారు. మారణాయుధాలతో వచ్చినా పట్టించుకోలేని పరిస్థితికి తీసుకువచ్చారని అన్నారు. ఎల్లో మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలు చేశారని ఆరోపించారు. టిడిపి నాయకుల సేవలో టిటిడి చైర్మన్ పనిచేస్తున్నారనీ, భక్తులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తిరుమల కొండపై ఎర్ర చందనాన్ని స్మగ్లింగ్ చేస్తూ 4 సార్లు పట్టుబడ్డారని అన్నారు. 40 సార్లు పట్టుబడకుండా తప్పించుకు తిరిగి ఉంటారు అని చెప్పారు. లడ్డు ప్రసాదం విషయంలో తమపై నింద మోపారనీ, తమపై నేరారోపణలు చేశారని ధ్వజమెత్తారు. వీటన్నిటిపై పవన్ కళ్యాణ్ , చంద్రబాబు ను ప్రశ్నించాలని కరుణాకర రెడ్డి కోరారు.



# ముడా కుంభకోణం కేసు
# సిద్ధరమాయ్య ఆస్తులకు ఇడి అటాచ్

న్యూఢిల్లీ: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఈడి దాడికి దిగింది. సిద్ధరామయ్య, ఇతరులకు చెందిన దాదాపు రూ.300 కోట్ల విలువైన 140 యూనిట్లకు పైగా స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడి తెలిపింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపుల్లో జరిగిన అవతవకలపై మనీలాండరింగ్ విచారణలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి ఈడి దాడికి దిగడం గమనార్హం. స్వాధీనం చేసుకున్న ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న వివధ వ్యక్తుల పేరిట రిజిస్టర్ అయినట్లు ఈడి ఓ ప్రకటనలో తెలిపింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 జనవరి 2025

# అడవిశ్రీరాంపూర్ గ్రామాన్ని సందర్శించిన టీ ఫైబర్ ఎండి




**ముత్తారం, జనవరి 18 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని గత నెల ఇంటింటికీ ఇంటర్నెట్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసిన గ్రామాన్ని శనివారం టి ఫైబర్ ఎండి వేణు ప్రసాద్ అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్ పనులను వాటి నాణ్యతలో ఏమైనా లోపాలను అడిగితెలుసుకున్నారు.అనంతరం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయమును,జిల్లా పరిషత్ పాఠశాలను కూడా సందర్శించి పిల్లలకు ఆన్లైన్ క్లాసెస్ ఎలా జరుగుతున్నాయని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ గ్రామాన్ని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నియోజకవర్గంలో అడవిశ్రీరాంపూర్ టీ ఫైబర్ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో పయనీర్ కంపెనీస్ సిబ్బందికి అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజలకు అంతరాయం లేకుండా ఇంటర్నెట్, టీవీ సేవలు నాణ్యతతో కూడినవి అందుబాటులో అతి త్వరలో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రణవ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దెల రాజయ్య, గడ్డం శశికుమార్,ఎం ఈ వో ఓదెలు,ఉపాధ్యాయుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ స్వగృహలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

**అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :**



తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఉన్న అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధి పనులపై మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి టౌన్‌షిప్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంగారిక టౌన్‌షిప్‌లో 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వంటి ప్రాథమిక మౌలిక వసతులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చేశారు. భగీరథ పైప్‌లైన్ రోడ్డు మధ్యలో విస్తరించినందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు.

**సుందరీకరణపై ఎమ్మెల్యే దృష్టి**

అంగారిక టౌన్‌షిప్‌ను సుందరీకరించడంలో భాగంగా రోడ్ల మధ్య డివైడర్ల ఏర్పాటు చేసి, పూల మొక్కల నాటం చేపట్టాలని సూచించారు. ప్రజల కోసం ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ చర్యలు అత్యంత అవసరమని అధికారులకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు, అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధికి సంబంధించిన అన్ని చర్యలను వేగంగా పూర్తి చేసి అంగారక వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ**

**పెద్దపల్లి,జనవరి 18(జనంసాక్షి)**

: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన 368 మంది లబ్దిదారులకు (1,012,7500 /- )1 కోటి 12 లక్షల 7 వేల 500 /- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం ఆనందదాయకమైన అంశం అని, ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అం తటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తహసీల్దార్ రాజ్ కుమార్,నూగిళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలు లేకుండా సర్వే చేపట్టాలి

**ముత్తారం జనవరి 18 (జనంసాక్షి )**



అవక తవకలు, పొరపాట్లు లేకుండా రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేయాలని అదనపు కలెక్టర్ వేణు అధికారులను ఆదేశించారు.శనివారం రోజున ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో సర్వే ప్రక్రియను అద నపు కలెక్టర్ పరిశీలించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఫలాలు అందించేందుకే అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమ లు ద్వారా అర్హులైన లబ్ధిదారునికి పథకాలు, ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశిం చారు. జాబితాను పరిశీలించి రేషన్ కార్డు దరఖాస్తుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, నిబంధనలు తప్పకుండా పాటించాలని తహసీల్దార్ సుమన్ , ఎంపీడీవో సురేష్,వ్యవసాయ అధికారి అనూష,ఎంపీవో గోవర్ధన్, ఏ ఈ వో శ్రీలేఖ తోపాటు సిబ్బంది సూచించారు

# మంద కృష్ణపై వ్యాఖ్యలు చేసినవారిపై కేసులు నమోదు చేయాలి




**21న పెద్దపల్లిలో మందకృష్ణ మాదిగ రాక**

**పెద్దపల్లి,జనవరి 18(జనంసాక్షి) :**

మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకోసం 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగపై చేసిన వ్యాఖ్యలను సుమోటాగా తీసుకొని మాల నాయకులపై కేసులు నమోదు చేయాలని వివిధ పార్టీలకు చెందిన మాదిగ నేతలు మామిడిపల్లి బాపయ్య, పల్లె సదానందం, మలారపు అరుణ్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ల అమలు అధికారాలను ఆయా రాష్ట్రాలకు సుంప్రిం కోర్టు అప్పగించిందని, అయినప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడాన్ని ఆక్షేపించారు. మాదిగలు ఓట్లు వేయకపోతే తండ్రి, కొడుకు, బాబాయి గెలిచేవాడా అని ప్రశ్నించారు. మందకృష్ణ చేస్తున్న న్యాయ పోరాటానికి రాష్ట్రంలోని అన్ని బిసి, ఇతర సంఘాలు మద్దతుగా నిలిచాయని, వర్గీకరణను అడ్డుకుంటే మాలలు ఒంటరివారవుతారని అన్నారు. ఈనెల 21న పెద్దపల్లికి మందక్రిష్ణ మాదిగ రానున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలలోని మాదిగ నేతలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వడకాపురం ఆనంద్, కుక్క వంశీ, కట్కూరి సందీప్, బంద కరుణాకర్, చిలుముల కుమార్, సింధే శివసాయి, బొంకురి సాగర్, చిప్పకుర్తి సతీష్, కీసరి రాజేష్, తదితులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం



**మంథని, (జనంసాక్షి) :**

సింగరేణి ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని అర్జీ టు ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య అన్నారు. శనివారంసింగరేణి సంస్థ ఆర్ జి టు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సింగరేణి వారు నిర్వహించారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా శనివారం రోజున పెంచికల్ పేట్ గ్రామములోని కమ్యూనిటీ హాల్ నందు ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య ముఖ్య అతిదిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, పెంచికల్ పెట్ గ్రామ కార్యదర్శి మొల్కూరి తిరుపతి, డిజిఎం పర్సనల్ , అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు, మెడికల్ సిబ్బంది, పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమిష్టి కృషితోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం



**బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి**

**ఎడపల్లి, జనవరి 18 ( జనంసాక్షి )**

: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలంటే కార్యకర్తల సమిష్టి కృషితోనే సాధ్యపడుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ బేషజాలకు వెళ్లకుండా పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ప్రజల కోసం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేసిన దాఖలు లేదన్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కేవలం సంవత్సర కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల కు న్యాయం చేసే దిశగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అయితే రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తేనే ఆ దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరెంటి లింగం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, సహకార సంఘం చైర్మన్లు పోల మల్కారెడ్డి, కరటూరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షులు యాసాడ రాజ్ కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు గడువులోగా పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి**

**వరంగల్ ప్రతినిధి: జనవరి 18 (జనంసాక్షి)**

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై పురోగతి సాధించడానికి త్వరితగతిన పనులు చేసి గడువు లోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు.

శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్‌ఓ విజయలక్ష్మి గారితో పాటు సంబంధిత శాఖ అధికారి, డి ఈ ఓ మరియు ఎంఈఓ లతో సమీక్ష చేశారు.జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి అయి ఎంబిల తో పాటు పనులలో పూర్తయిన పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసి ఫోటోతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. జిల్లాలో మొత్తం మంజూరైన పనులు 1208 కు గాను 199 పనులు పెండింగ్ లో ఉన్నాయని, మిగతా పనులు పూర్తి అయ్యాయని, పెండింగ్ పనులను రెండు రోజుల్లో పూర్తిచేసి ఎంబీలతో పాటు పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసిన ఫోటోలతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి డిఇఓ జగదీశ్వర్, ఇ ఇ పి ఆర్ ఇజ్జగిరి, అమ్మ ఆదర్శ పాఠశాలల ప్లానింగ్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్,సంబంధిత మండలాల ఎంఈఓ లు ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు పారమిత విద్యార్థిని



**కరీంనగర్ బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :**

స్థానిక పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మామిండ్ల చెగువీర ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ ఇన్స్పైర్ మనక్ సైన్స్ అవార్డు ఎగ్జిబిషన్ కు ఎంపికవగా, శనివారం రోజు జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పాలానాధికారి జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో కూడా మంచి ప్రదర్శన కనబరచాలని విద్యార్థికి తెలిపారు. త్వరలో జరగనున్న ఇన్‌స్పైర్ అవార్డు మనక్ జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌ను న్యూఢిల్లీలో భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తుంది. పారమిత పాఠశాల జాతీయస్థాయిలో వరుసగా నాల్గవసారి ఇన్‌స్పైర్ అవార్డు కు ఎంపికవడం విశేషం అని తెలిపారు.

జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని చేగువీర, అతని గైడ్ లలిత్ మోహన్ సాహు ని పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, పిపి కోఆర్డినేటర్లు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# లారీల సమ్మెకు తీన్మార్ మల్లన్న టీం మద్దతు

**గణపురం, జనవరి 18 ( జనం సాక్షి )**



: గణపురం మండలం కాకతీయ లారీ అసోసియేషన్ సమస్యల పరి ష్కారానికి నిరవధిక సమ్మె వంటావార్పు కార్యక్రమానికి తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ టీం సభ్యులు మద్దతి ఇవ్వడం జరిగింది. భూపాలపల్లి జిల్లా గణపురం కాకతీయ లారీ అసోసియేషన్ గత తొమ్మిది రోజులుగా రిలే నిరవధిక సమ్మెలో నిర్వహిస్తున్నారు. భూపాలపల్లి కోల్ ట్రాన్స్ ఫోర్ట్ వారు పెంచవలసిన కిరాయిలు పెంచకుండా ఆ యొక్క అసోసియేషన్ల ప్రధానంగా కొందరు ముఖ్య పదవులలో ఉండి మీరు ఏం చేస్తారో చేసుకోండి అనే తీరును వ్యవహరిస్తునందున దీనికి నిరసనగా లారీ ఓనర్ లందరూ తొమ్మిది రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. గత 30 సంవత్సరాల నుండి భూపాలపల్లిలో వెయ్యి కుటుంబాలకు పైగా ఈ బొగ్గు లారీల మీదనే ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారు. ఈరోజు టైర్ రేట్ డీజిల్ ఇన్సూరెన్స్ స్పేర్ పార్ట్స్ రేట్లు విపరీతంగా పెరిగిపోయినాయి కానీ లారీ కిరాయి రేట్లు ఒప్పందం ప్రకారం పెంచడం లేదు. వారి న్యాయమైన డిమాండ్లు దీనికి సంబంధించి భూపాలపల్లి జిఎం, స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని వీరి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. లేని యెడల వీరు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం ప్రతిరోజు పాల్గొంటుందని రవి పటేల్ లారీ ఓనర్స్ కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా నాయకులు గందు కరుణాకర్, శ్యామల చంద్రశేఖర్, మడే సంతోష్ పాల్గొన్నారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

**మిషనర్ తో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మేయర్**



**వరంగల్ ఎంజీఎం, జనవరి 18 (జనంసాక్షి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డి పురం లోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా కు చెందిన ఉద్యోగులు సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి ఒలంపిక్స్ క్రీడల్లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి ప్రత్యేకం గా క్రీడా పాలసినీ రూపొందించడానికి, ఇతర దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారనీ అన్నారు. బల్దియా తరపున వివిధ క్రీడాంశాల్లో ఉఈ నెల 18 నుండి 24 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, క్రికెట్, చేస్, బ్యాడ్మింటన్ తో పాటు ఇతర ఇండోర్ పోటీలు నిర్వహిస్తున్నామని, కార్పొరేటర్ లు, మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు కూడా ఇట్టి పోటీల్లో పాల్గొంటారని, మహిళా కార్పొరేటర్ లకు ఇండోర్ గేమ్స్ పురుష కార్పొరేటర్ లకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు ఒత్తిడిని జయించవచ్చునని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ మాట్లాడుతూ మేయర్ ఆదేశం మేరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని ఔట్ డోర్ గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ ను నిర్వహిస్తున్న మని బల్దియా ఉద్యోగులు సిబ్బంది తో పాటు కార్పొరేటర్లు కూడా ఇందులో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. మేయర్ కమిషనర్ బ్యాటింగ్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్ లో శానిటరీ విభాగం అర్బన్ మలేరియా జట్లు పోటీపడగా శానిటరీ జట్టు విజయం సాధించింది.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, పిఆర్ఓ ఆయూబ్ అలీ, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేష్ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

**గుమ్మడిదలలో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ**

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి)**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం పరిశీలించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26న ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ.ఉమాదేవి, ఏవో శ్రీవివాస్, కరుణాకర్ రావు, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, మండల సర్వే అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతరలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్

**పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి**



**భీమదేవరపల్లి:జనవరి 18(జనం సాక్షి)**

మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య కార్మికులను ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఈవో కిషన్ రావు,అర్చకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈవో కిషన్ రావు మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు లేకుండా జాతర లేదని, వారి సేవలు అమూల్యమని కొనియాడారు. బ్రహ్మోత్సవాల సమయంలో చలిని కూడా పట్టించుకోకుండా విధులు నిర్వహించారని అన్నారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆలయ ఆవరణలో నిర్వహించిన పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త, ఈవో పి కిషన్ రావు,అర్చకులు కాంచనపల్లి రాజయ్య,ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, ఎంపీ ఓ నాగరాజు అధిక సంఖ్యలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ బ్యూరో, జనవరి18 (జనంసాక్షి)**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. శనివారం కుంటాల మండలం లింబా (కే) గ్రామంలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. అంతకుముందు కుంటాల మండల కేంద్రంలోని పశు వైద్య శాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ అజీజ్, తదితరులు ఉన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీని విస్తరిస్తూ ఉత్తర్వులు జారీ

**నర్సంపేట జనవరి 18 (జనంసాక్షి)**






నర్సంపేట మున్సిపాలిటీని విస్తరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నర్సంపేట మునిసిపాలిటీ పరిధిలోకి కొత్తగా తొమ్మిది గ్రామాలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం గెజిట్ విడుదల చేసింది. మున్సిపాలిటీ పరిధిలోకి మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం, ముగ్ధుమ్ పురం, రాజపల్లె, ముత్తోజిపేట, రాజుపేట, రాములు నాయక్ తండా, పర్శ నాయక్ తండా గ్రామాలు విలీనం అవుతున్నాయి. గ్రామాల విలీనం నేపథ్యంలో నర్సంపేట మున్సిపాలిటీ మరింత బలోపేతం కానుంది. నర్సంపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం 44 వేల మంది జనాభా ఉన్నారు. విలీన గ్రామాల జనాభా దాదాపు 15 వేల పైగా ఉంది. మొత్తంగా మున్సిపాలిటీ పరిధి 60 వేల జనాభా దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే గ్రేడ్ 3 లో ఉన్న మున్సిపాలిటీ గ్రేడ్ 2 కి అప్‌గ్రేడయ్యే అవకాశం ఉంది. గ్రేడ్2 కి అప్‌గ్రేడ్ జరిగితే కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుంది. విలీన గ్రామాల్లో ఇప్పటి వరకు సెర్ప్ కింద పని చేసిన మహిళా సంఘాలు మెప్మా కిందకు రానున్నాయి. ఉపాధి హామీ పథకం మినహా అన్ని పథకాలు విలీన తొమ్మిది గ్రామాల్లో అమలు కానున్నాయి.

# గుడుంబా స్థావరాలపై దాడులు


**చెన్నారావుపేట, జనవరి 18(జనం సాక్షి):**



గుడుంబా తవరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలిపారు. నాటు సారా పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం నర్సంపేట ఎక్సైజ్ అధికారులు, చెన్నారావుపేట పోలీసులు సంయుక్తంగా మండలంలోని తోపనగడ్డ తండా, ఇంద్య తండ గ్రామాలలో తెల్లవారు జామున ఆకస్మిక తనిఖీలను నిర్వహించినట్లు తెలిపారు. తండాకు చెందిన నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారని వారి వద్ద నుండి 16 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 400 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి గుడుంబా తయారుచేసి అమ్మకాలు చేపడుతున్న బోడ బుజ్జి, లకావత్ రేణుక, గుగులోతు వెంకన్న, భూక్య రమేష్ లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి, ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# చిట్యాల గ్రామంలో బాలుడు దారుణహత్య

**నిర్మల్ రూరల్,జనవరి18 (జనంసాక్షి)**



నిర్మల్ జిల్లాలోని చిట్యాల గ్రామ శివారులో (14) బాలుడు దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది.శనివారం ఉదయం బహిర్భుమికి వెళ్లిన గ్రామస్తులకు మృతదేహం కనిపించడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. చిట్యాల గ్రామానికి చెందిన ఆడిగెల సీశాంత్ గ్రామ శివారులోని చింతల చెరువు వద్ద దారుణంగా గురయ్యాడు. నిందితులు బాలుడి మార్మగాల పై రాళ్లతో బలంగాకొట్టి హత్యకు పాల్పడ్డారు. హత్య విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ ,సిఐ లు చేరుకొని క్లూస్ టీమ్,డాగ్ స్కాడ్ తో ఆధారాలు సేకరించారు.అన్నికోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసి హంతకులను పట్టుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి, జనవరి 18 (జనంసాక్షి)**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి, అందుకోసం కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిరిసన్న గూడెం, తీగారం, లక్ష్మీనారాయణ పురం, తిరుమలగిరి, పాలకుర్తి, అయ్యంగారి పల్లి, గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. పేదలకు అండగా కాంగ్రెస్ జెండా నిలుస్తుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతిపక్షాల ఆరోపణలను గ్రామస్థాయిలో తిప్పికొట్టేందుకు కార్యకర్తలు కార్యోన్ముకులై సిద్ధంగా ఉండాలి తెలిపారు. గృహ అవసరాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ లను అందించడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా నిలిచిం దన్నారు. ఈనెల 26 నుండి రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకంలో డబ్బులు జమ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికను సిద్ధం చేశారని తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో

గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజకీయా లకతీతంగా పారదర్శకంగా పనిచేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండలం, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# చిందు కుటుంబాలకు ఇళ్ళు మంజూరు చెయ్యాలి

**ఎమ్మెల్యే గండ్రకు చిందు రాజ్యాధికార సమాఖ్య ఆధ్వర్యంలో వినతి**

**రేగొండ,జనవరి 18(జనం సాక్షి):**



చెన్నాపూర్ అమరావతి కాలనీకి చెందిన 20 చిందు కుటుంబాలకు ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని చిందు రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడ్డం శరత్,తెలంగాణ చిందు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గడ్డం ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అమరావతి కాలనికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు.
మొదటి విడతలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిందు రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం పశుపతి, సీపీయుఎస్ఐ భూపాలపల్లి కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ కళాకారులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన దుద్దిల్ల శ్రీను బాబు

**మల్హర్, జనవరి 18(జనంసాక్షి)**



భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కిషన్ రావు పల్లి గ్రామములో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన దుద్దిల్ల శ్రీను బాబు.అనంతరం శ్రీను బాబు మాట్లాడుచూ క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందిఅన్నారు.అందరూ సాధ్యమైన ంత వరకు ఎ క్రీడలోనైన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్య వంతంగా జీవించ వచ్చి అని తెలిపారు.యువకులు కేవలం చదువుతూనే కాకుండా క్రీడా రంగం లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగంలో ముందుకు వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య, మాజీ ఎంపిపి మాలహల్ రావు, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇకనైనా జనజీవంలోకి రండి

**చర్ల (జనంసాక్షి)**





ఇప్పటికైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్పి రోహిత్ రాజు పిలుపునిచ్చారు. చర్లలోని పోలీస్ స్టేషన్లో శనివారం లొంగిపోయిన మాజీ దళ సభ్యులు, మావోయిస్టు ల కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సరిహద్దులో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను నేపథ్యంలోనైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చేయాలన్నారు. తుపాకీలు వీడి బయటకు వచ్చిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తద్వారా భవిష్యత్తు జీవనానికి బాటలు వేసుకోవాలని సూచించారు. లొంగి పోయిన మావోయిస్టులు అడవి లో ఉన్న సహచరులకు అలా అభివృద్ధి పదంలో ఉన్నామో చెప్పాలన్నారు. బయటకు వచ్చినవారు తమ కొత్త జీవితంలో ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అడవిలో ఉన్న మావోయిస్టులకు వివరించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మావోయిస్టుల తమ సిద్ధాంతాలతో సాధించేదేమీ లేదని అన్నారు. అడవి బాట వీడి వచ్చే మావోయిస్టులు కోసం ప్రభుత్వం పరిహారంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ దళ సభ్యులు, కుటుంబ సభ్యులకు నిత్యవసరాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఓ ఎస్ డి పరితోష్ పంకజ్, ఏ ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, సి ఐ లు రాజు వర్మ ,అశోక్, ఎస్సై నర్సిరెడ్డి పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 19 జనవరి 2025

## మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు
# ప్రభుత్వం కీలక నిర్ణయం

- మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్
- ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం



**హైదరాబాద్ (జనంసాక్షి):** రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ – సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహాయంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు మెప్మా టోల్ ఫ్రీ నంబర్ 040 1234 1234కి కాల్ చేయవచ్చు.

## పెద్దధన్వాడలో
# మళ్లీ ఇథనాల్ భూతం!



స్థానికులు అడ్డుకోవడంతో నిలిచిపోయిన కంటైనర్లు

### గుట్టుగా కంటైనర్లను దింపిన యాజమాన్యం

- విషయం తెలుసుకుని పెద్దఎత్తున తరలివచ్చిన గ్రామస్తులు
- మళ్లీ పోరాటం తప్పదని ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరిక
- నేడు జిల్లా అధికారులకు కలిసే ప్రయత్నం

**రాజోలి, జనవరి 18 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ ఫ్యాక్టరీపై నీలి నీడలు తొలగడం లేదు. మహమ్మారికు వ్యతిరేకంగా పదుల సంఖ్యలో గ్రామాలు ఉద్యమం చేస్తున్న విషయం విదితమే. పెద్దఎత్తున ఎగిసిన వారి తిరుగుబాటు నేపథ్యంలో పనులు చేయబోమని చెప్తూనే ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కుటిల బుద్ధి మరోసారి బయటపెట్టుకుంది. శనివారం ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణపనులు కొనసాగించేందుకు రెండు కంటైనర్లు, క్రేన్లు ప్రజలు అడ్డుకున్నారు. పనులు ఆపినట్టే ఆపి గుట్టుచప్పుడు కాకుండా మొదలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలు వాపోయారు. కొన్ని నెలలుగా ప్రజలు వివిధ రూపాల్లో నిరసనలు తెలిపిన నాయకులు, అధికారుల్లో ఎలాంటి చలనం రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఇథానల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ప్రకటించారు.

### ఫ్యాక్టరీ వద్ద ఎగసిపడిన జనాగ్రహం

శనివారం రాత్రి ఫ్యాక్టరీ వద్ద పోలీసులతో జనాగ్రహం చర్చించారు. రాజోలి ఎస్సై జగదీశ్వర్ రైతులతో మాట్లాడారు. ఫ్యాక్టరీ విషయంలో గుట్టుచప్పుడు కాకుండా ఎలా పనులు చేపడతారని ప్రజలు వాపోయారు. అనంతరం శాంతినగర్ సిఐ టాటాబాబు ఫోన్లో రైతులతో మాట్లాడారు. తప్పకుండా ఫ్యాక్టరి యాజమాన్యంతో రైతులకి మాట్లాడే అవకాశం కల్పిస్తామని చెప్పడంతో రైతులు అక్కడ నుంచి వెనుదిరిగారు. అనంతరం కంటైనర్లు అయిజ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

### ప్రాణాలు అడ్డుపెట్టైన ఫ్యాక్టరీ నిర్మాణం అడ్డుకుంటం

వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ నిరసన పట్ల ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని పది గ్రామాల వాసులు స్పష్టం చేశారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల తమ పంటలు, పొలాలు దెబ్బతింటాయని, పర్యావరణం దెబ్బతింటుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటును ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు.

### రేపు జిల్లా అధికారులకు మరోసారి వినతి

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే అల్లంపూర్ నియోజకవర్గంపై విష ప్రభావం ఉంటుందని, కాలుష్యం కారణంగా పంటలు దెబ్బతింటాయని, రేపు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ, కలెక్టర్ అధికారులకు ఫ్యాక్టరీ నిర్మాణం అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రాలు అందజేస్తున్నట్లు ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు తెలిపారు.


పోలీసులతో మాట్లాడుతున్న పెద్ద ధన్వాడ గ్రామస్తులు

# హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం

- స్థలాలు అమ్మితే ఊరుకునేది లేదు
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరిక



**హైదరాబాద్, జనవరి18 (జనంసాక్షి) :** అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం చేసిందని బిఆర్ఎస్ మండిపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ప్లాట్లను వేలం వేస్తున్నది. తద్వారా రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. భూములను అమ్ముకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హౌసింగ్ బోర్డును అభివృద్ధి చేశామన్నారు. 24 ఎకరాల హౌసింగ్ బోర్డు భూములను సుప్రీంకోర్టుకు వెళ్లి కాపాడుకున్నామని చెప్పారు. ఆ భూములను అభివృద్ధి చేయడం మానేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. భూములను అమ్మి హైదరాబాద్‌ను నాశనం చేస్తున్నదని విమర్శించారు. 6 గజాల నుంచి 30 గజాల వరకు వేలం నిర్వహించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హౌసింగ్ బోర్డు స్థలాన్ని వదిలేయాలని చెప్పారు. ఈ నెల 24న జరుగనున్న వేలం పాటను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నది రేవంత్‌రెడ్డి సర్కారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ప్లాట్లను వేలం వేసి రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరణకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. ఈ వేలం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో మొత్తం 1,400కు పైగా ఓపెన్ ప్లాట్లు (100–500 చదరపు గజాల మధ్య), కరీంనగర్, ఖమ్మం, గద్వాల తదితరజిల్లాల్లో అమ్మకానికి సిద్ధం చేశారు. వీటితోపాటు ఇంకా పూర్తికాని 361 ఇండ్లు అమ్మకానికి పెట్టారు. పోచారం, బండ్లగూడ, నాగోల్ సమీపంలోని రాజీవ్ స్వగృహ గేటెడ్ టౌన్‌షిప్‌లు, జవహర్‌నగర్, గాజులరామారం తదితర ప్రాంతాల్లో ఇంకా అమ్ముడుపోని 700 ప్లాట్లను కాంగ్రెస్ సర్కారు అమ్మే ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్లాట్లు 2007 నుంచి ఇప్పటివరకు అమ్ముపోకుండా ఉన్నాయి. 54 కేపీహెచ్‌బీ ప్లాట్లకు ఈ నెల 24న, గచ్చిబౌలి, బాలాజీనగర్, భరత్‌నగర్‌లోని ఏడు ప్లాట్లకు ఈ నెల 30న, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని 42 ప్లాట్లకు వచ్చేనెల 5న వేలం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా వాటికి ఫిబ్రవరిలో, మార్చిలో వేలం వేయనున్నట్టు తెలిసింది. ఆర్బీఐ నుంచి అప్పుచేసినా బండి నడవకపోవడంతో ఆర్థికలోటును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇండ్లస్థలాలు, అమ్ముడుపోని ప్లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు రాష్ట్ర ఆదాయం రూ.1.03 లక్షల కోట్లుగా ఉన్నది. నిరుడు ఇదే కాలంలో రూ.1.11 లక్షల కోట్లు వచ్చింది. నవంబర్ చివరి నాటికి మొత్తం ఆదాయం సుమారు రూ.1.41 లక్షల కోట్లు ఉండగా, వ్యయాలు రూ.1.38 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈలోగా రూ.2,621 కోట్ల రుణాలు, చెల్లింపుల కోసం ఖర్చుచేశారు. దాంతో రాష్ట్రానికి రూ.14,288 కోట్ల ఆదాయ లోటు, రూ.37,850 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడింది. ఈ లోటును స్థలాలు, ప్లాట్ల వేలం ద్వారా పూడ్చుకోవాలని భావిస్తున్నది.

# 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం

- ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు



**న్యూఢిల్లీ, జనవరి 18 (జనంసాక్షి) :** వినీలాకాశంలో ఈ నెల 22న అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యురీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి.

## 6000 లీటర్ల కెపాసిటీ కలిగిన నూతన ఫైర్ ఇంజన్ లాంచింగ్



**వరంగల్ ఈస్ట్, జనవరి 18 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా మట్టవాడ ఫైర్ స్టేషన్ కు సంబంధించిన శనివారం 6000 లీటర్ల కెపాసిటీ కలిగిన ఫైర్ నూతన ఇంజన్ ను లాంచింగ్ చేశారు. ఈ మేరకు భద్రకాళి దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్ తో పాటు ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వరరావు, మాధవరెడ్డి, వీరన్న ,గంగాధర్, కుమారస్వామి, నితిన్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌తో నా పెళ్లికి జనమే సాక్షి

- ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి ఆవేదన

**హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) :** లక్షలాది మంది ముందే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనని పెళ్లి చేసుకొని భార్యగా ఇంటికి తీసుకొచ్చారని ఆయన సతీమణి లక్ష్మీ పార్వతి తెలిపారు. 29 ఏళ్లుగా దుర్మార్గులు తనని వేధిస్తున్నారని, ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనని వదిలేసి వెళ్ళిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి నివాళుల్పరించారు. అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ దూరం కావడంతో 29 ఏళ్లుగా మనోవేదనపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి వారు సోషల్ మీడియాలో తన ఫోన్ నంబర్ పెట్టడంతో రోజుకు 1000 మంది ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అనుకున్నా అనుకోకున్న మీ అత్తాగారినేనని, ఇలాంటి అవమానం జరుగుతుంటే బాబు చూస్తూ ఉంటారా? అని ప్రశ్నించారు. తన దగ్గర డబ్బులు ఉన్నాలేకున్న ఎవరినీ చేయిచాచి అడగలేదని, ఎన్టిఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నానని, తన మీద కక్ష ఎందుకు అని అడిగారు.

## ముదురుతున్న మంచు కుటుంబ వివాదాలు

- తాజాగా విష్ణును ఉద్దేశిస్తూ మనోజ్ ఆసక్తికర ట్వీట్


**హైదరాబాద్(జనంసాక్షి):** మంచు కుటుంబంలో వివాదాల ఎపిసోడ్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే కేసుల పరంపరం కొనసాగుతుండగా.. తాజాగా మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. వివాదానికి ఎండ్ కార్డ్ వేసేలా ఈ ట్వీట్ ఉంది. చర్చలకు అన్న విష్ణును ఆహ్వానిస్తూ మనోజ్ ట్వీట్ చేశాడు. 'రండి ఇద్దరు కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను. ఏ ప్లేస్‌కైనా వస్తాను. ఎవరినో అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం లేదు. మన వద్ద ఉన్న సమస్యకు ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం.' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. ఇక శుక్రవారం నాడు ఒక ట్వీట్ చేసిన మనోజ్.. అందులో షాకింగ్ కామెంట్స్ చేశాడు. "కన్నప్పలో రెబల్ స్టార్ కృష్ణం రాజు మాదిరిగా సింహం అవ్వాలని ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది. ఈ విషయం నువ్వు ఇదే జన్మలో తెలుసుకుంటావ్' అని పోస్ట్ చేసిన మనోజ్.. ఆ పోస్టుకు విష్ణును ట్యాగ్ చేశాడు.

## కర్నాటకలో సభాపతిపై అవిశ్వాసానికి
# కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు

**బెంగళూరు, జనవరి 18 (జనంసాక్షి) :** విధానపరిషత్ సభాపతి బసవరాజ హొరట్టిపై వేటు వేయాలని అధికార కాంగ్రెస్ తీవ్రంగా కసరత్తు ప్రారంభించింది. బెళగావి శాసనసభ శీతాకాల సమావేశాల వేళ చివరిరోజున మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్, బీజేపీ సభ్యుడు సీటీ రవిల మధ్య తలెత్తిన వివాదంలో సభాపతి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు మండిపడుతున్నాయి. మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ పట్ల ఎమ్మెల్సీ సీటీ రవి అనుచితమైన వ్యాఖ్యలు చేశారని ఫోరెన్సిక్‌లో రుజువైనట్టు ప్రచారం సాగుతోంది. అయితే సభాపతి మాత్రం అటువంటి వ్యాఖ్యలు రికార్డు కాలేదని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సీఐడీ విచారణకు సభాపతి అనుమతులు ఇవ్వలేదు. ఈ కారణాలతోనే సభాపతిపై అవిశ్వాసం పెట్టాలని కాంగ్రెస్ వర్గాలు తీవ్రంగా ఆలోచన చేస్తున్నాయి. సుదీర్ఘకాలంలో జేడీఎస్‌లో కొనసాగిన హొరట్టి ఇటీవలి ఎన్నికల్లో బీజేపీలో చేరి సభాపతి అయ్యారు. ఆయన పరిషత్‌లో సీనియర్ సభ్యుడిగా ప్రత్యేకంగా గౌరవిస్తారు. కానీ బెళగావిలో వివాదం పట్ల ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. పరిషత్‌లో మొత్తం సభ్యులు 75మంది. 38మంది సభ్యుల మద్దతు ఉండేవారికి సభాపతి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి 33మంది ఉండగా, బీజేపీ నుంచి 29మంది జేడీఎస్ 8మంది ఉన్నారు. ఒకరు ఇండిపెండెంట్ సభ్యుడు కాగా సభాపతి ఒకరు. మూడుస్థానాలు ఖాళీగా ఉన్నాయి. సభాపతితో కలిపితే బీజేపీ–జేడీఎస కూటమికి 38మంది మద్దతు ఉంది. ఇండిపెండెంట్‌గా ఉండే లఖన్ జార్కిహొళి బీజేపీకి మద్దతు ఇస్తే ఎటువంటి ధోకా ఉండదు. అయితే జేడీఎస్ సభ్యుడు తిప్పేస్వామి పదవీకాలం ఈనెల 27తో ముగియనుంది. ప్రస్తుతం ఖాళీగా ఉండే మూడుస్థానాలు కలిపి ఒకేసారి 4 స్థానాలకు ప్రభుత్వం నామినేట్ చేసుకుంటే కాంగ్రెస్ బలం 37కు పెరుగుతుంది. అప్పుడు ఇండిపెండెంట్ మద్దతు కూడా పొందితే 38మంది మద్దతుతో సభాపతిని మార్చే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పాపాలు అంతా ఇంత కాదు

- కాలువల తవ్వమంటే గతాన్ని తవ్వుతున్నారు
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) :** తెలంగాణకు కాంగ్రెస్ నాయకులు చేసిన పాపాలు అంతా ఇంత కాదని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కుంటుపడిందని ఒక్కసారి గతాన్ని చూసుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ నేతలను కాలువలు తవ్వమంటే గతాన్ని తవ్వుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణకు సాగునీటి రంగం విషయంలో చేసిన పాపాలు తవ్వితే పుట్టల నుంచి పాములు వచ్చినట్టు వస్తాయని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా మధ్యంతర ఉత్తర్వులు ముమ్మాటికీ కేసీఆర్ ఘనతే అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలోనే మహబూబ్‌నగర్ అభివృద్ధి జరిగిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ ఏ పనిచేయలేదని అనే మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా సరే తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలిచి చూపించాలని సవాలు విసిరారు. విభజన చట్టం సెక్షన్ 89 కాంగ్రెస్ తెచ్చింది కాదా.. దాని ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి కేసీఆర్ ఒప్పుకుంటే బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులు వచ్చేవా అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే సెక్షన్ 3 ప్రకారం నీళ్ల పంపిణీ జరగాలని కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. కేసీఆర్‌ను ఇంకా విమర్శిస్తూ ఉంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అని ఆయన కొనియాడారు. కేసీఆర్ హయాంలో పాలమూరులోని పది లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒకసారి రికార్డులను తెప్పించుకోవాలని సూచించారు. పాలమూరు నుంచి వలసలు తగ్గించింది కేసీఆర్ కాదా ని ప్రశ్నించారు. పాలమూరు వెనకబడటానికి ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్‌దే పాపం అని ఆయన విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ ను కేంద్రం వెనక్కి పంపడానికి కుట్రదారులు ఎవరో ముందు ఉత్తమ్ కనిపెట్టాలని అన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370